

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 378 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 27 మార్చి 2025 | వెల : 4/-

# అసెంబ్లీలో రచ్చ రచ్చ

- సీఎం రేవంత్ వ్యాఖ్యలపై దుమారం
- భూ భారతి, ధరణిపై అసెంబ్లీలో మాటల యుద్ధం
- సభ నుంచి బీఆర్ఎస్ సభ్యుల వాకౌట్..
- శాసనసభ నుంచి నిరసనలు తెలుపుతూ బయటకు వెళ్లిపోయిన బీఆర్ఎస్ సభ్యులు.
- వద్దురా నాయన కాంగ్రెస్ పాలన.. 30% పాలన అంటూ నినాదాలు.
- అసెంబ్లీ గేటు ఎంట్రన్స్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన



హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీలో మరోసారి గందరగోళం నెలకొంది. సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై దుమారం రేగింది. స్పీకర్ పోడియం వద్ద బీఆర్ఎస్, ఎంఐఎం నిరసనకు దిగాయి. పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఫాలో కావడం లేదని ఆందోళన చేపట్టాయి. ఎంఐఎం, బీఆర్ఎస్ నిరసనలపై మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి అప్పుడు మాట్లాడితే ఇప్పుడు పాయింట్ ఆఫ్ ఆర్డర్‌పై నిరసన చేయడం కరెక్ట్ కాదన్నారు. నిరసనను విరమించుకోవాలి సభకు సహకరించాలి. అసెంబ్లీ నిబంధనలను ప్రశాంత్ రెడ్డి హరీష్ రావు తెలుసుకోవాలని - మిగతా3లో

## పీఆర్‌పీ చికిత్స
# ఓ భారీ స్కామ్..

- తెలంగాణ ప్రభుత్వ, ప్రైవేటు వైద్యుల ఫిర్యాదు..
- ప్రయోజనాలు లేని పీఆర్‌పీ చికిత్సను రోగులకు సూచించడం అనైతికం
- పీఆర్‌పీ అనేది ప్లాసిబో మాత్రమే
- దీనితో కార్టిలేజ్ కణజాలాన్ని పునరుత్పత్తి చేయడం సాధ్యం కాదు



హైదరాబాద్

వైద్య ప్రయోజనాలు లేని పీఆర్‌పీ చికిత్సను రోగులకు సూచించడం అనైతికమని తెలంగాణకు చెందిన పలువురు వైద్యులు స్పష్టం చేశారు. ఇదో పెద్ద స్కామ్ అని తేల్చి చెప్పారు. ఈ విషయంపై దృష్టి సారించాలని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లోని ఆర్థోపెడిక్ సర్జన్లు తెలంగాణ వైద్య మండలికి ఫిర్యాదు చేశారు. ఒస్మానియా, గాంధీ, నిమ్స్ సహా పలు - మిగతా3లో



## లోక్ సభలో నాకు మైకు ఇవ్వడం లేదు

- నేను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నా
- నేను మాట్లాడితే ఆయన పారిపోతున్నారు
- 'సభలో స్పీకర్ ఓం బిర్లా తాను మాట్లాడేందుకు అనుమతించడం లేదు
- కార్యకలాపాలను నిర్వహించడానికి ఇది సరైన మార్గం కాదు
- ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ నా గురించి అసత్యాలు మాట్లాడుతున్నారు.

# ఆ ముగ్గురిలో ఎవరు?



- బీజేపీ స్టేట్ చీఫ్ ఎంపిక ఇప్పటికే తుది దశకు చేరుకుంది.
- పార్టీ చీఫ్ పేరును ప్రకటించడానికి బీజేపీ హైకమాండ్ సిద్ధమైంది.
- చీఫ్ పేరుపై జాతీయ నాయకత్వం ఓ అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది
- రాష్ట్రంలో రోజు రోజుకీ బీజేపీ బలపడుతుండడంతో ఆ పార్టీ హైమాండ్ తెలంగాణపై స్పెషల్ ఫోకస్
- అధ్యక్షుడిని ఆచితూచి ఎంపికచేయాలనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం

హైదరాబాద్

తెలంగాణ బీజేపీకి రేపో, మాపో కొత్త చీఫ్ బాధ్యతలు చేపట్టనున్నారు. బీజేపీ స్టేట్ చీఫ్ ఎంపిక ఇప్పటికే తుది దశకు చేరుకుంది. పార్టీ చీఫ్ పేరును ప్రకటించడానికి బీజేపీ హైకమాండ్ సిద్ధమైంది. చీఫ్ పేరుపై జాతీయ నాయకత్వం ఓ అంచనాకు వచ్చినట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో రోజు రోజుకీ బీజేపీ బలపడుతుండడంతో ఆ పార్టీ హైమాండ్ తెలంగాణపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే అధ్యక్షుడిని ఆచితూచి ఎంపికచేయాలనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వం ఏర్పాటుచేసేందకు కావల్సిన లక్షణాలు, అందరినీ కలుపుకుని ముందుకెళ్లడం, అన్ని ప్రాంతాలకు సుపరిచితుడై, స్థాయి, హోదా ఉన్న నాయకుడిని స్టేట్ చీఫ్ గా ఎంపిక చేయాలని పార్టీ హైకమాండ్ నిర్ణయించినట్టుగా తెలిసింది. ఈ నేపథ్యంలోనే అధ్యక్షుడి పేరు కోసం రాష్ట్రానికి చెందిన - మిగతా3లో



### ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం
## తాత్కాలిక ఎదురుదెబ్బ

- మేడిగడ్డ బ్యారేజీ, ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన
- ఎన్డీఎస్ఏ తుది నివేదిక వచ్చాక మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులపై దృష్టి సారిస్తామన్న మంత్రి
- కాళేశ్వరం ఆనకట్టల డిజైన్, నిర్మాణం, నిర్వహణలో లోపాలు ఉన్నాయన్న మంత్రి

హైదరాబాద్

మేడిగడ్డ బ్యారేజీకి సంబంధించిన విజిలెన్స్ నివేదిక అందినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎన్డీఎస్ఏ తుది నివేదిక అందిన వెంటనే మరమ్మతులపై దృష్టి - మిగతా3లో



## రామనవమికి పంబన్ బ్రిడ్జిని ప్రారంభించనున్న మోదీ

- తమిళనాడులోని సముద్ర తీరంలో ఉన్న చారిత్రక పంబన్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ స్థానంలో అదే పేరుతో కొత్త పంబన్ బ్రిడ్జి
- అధునాతన ఇంజనీరింగ్ అద్భుతంగా నిర్మించిన కొత్త పంబన్ బ్రిడ్జి
- వర్టికల్ లిఫ్ట్ విధానంలో భారత్‌తో నిర్మించి తొలి రైల్వే బ్రిడ్జి ఇదే కావడం విశేషం
- దేశంలోని ప్రధాన భూభాగాన్ని తమిళనాడులోని రామేశ్వరం ద్వీపానికి ఈ బ్రిడ్జి కలుపుతుంది

## ఆన్‌లైన్ బెట్టింగ్‌పై
# కఠిన చర్యలు



- ఆన్‌లైన్ బెట్టింగ్‌పై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం
- స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం
- బెట్టింగ్ యాప్‌లు, ఆన్లైన్ బెట్టింగ్లపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా ఉండాలని నిర్ణయం
- కఠినమైన శిక్షల కోసం చట్టాలను సవరించాల్సిన అవసరం ఉంది
- బెట్టింగ్ నేరస్తుల పట్ల ప్రభుత్వం కఠినంగా ఉంటుంది
- నేరస్థులను కఠినంగా శిక్షించడానికి ప్రతిపక్షాలు సహకరించాలి

హైదరాబాద్

ఆన్‌లైన్ బెట్టింగ్‌పై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గేమింగ్, రమ్మీ కేసులు, చర్యలకు ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ ప్రకటన చేశారు. బెట్టింగ్ యాప్‌లు, ఆన్లైన్ బెట్టింగ్లపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అందుకోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం వేయాలని నిర్ణయించామని.. కఠినమైన శిక్షల కోసం చట్టాలను - మిగతా3లో

# ఆ తీర్పు అమానుషం..
# సుప్రీం కోర్టు తీవ్ర వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. తీర్పులోని కొన్ని విషయాలు తమనెంతో బాధించాయన్న ద్విసభ్య ధర్మాసనం.. ఈ వ్యవహారానికి సంబంధించి కేంద్రం, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాల నుంచి వివరణ కోరుతూ బుధవారం నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో తీర్పు ఇచ్చిన జడ్జి రామ్ మనోహర్ నారాయణపైనా తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. దుస్తులను పట్టుకుని లాగటం, వక్షోజాలను తాకడం లాంటి చేష్టలు అత్యాచార నేరం కిందకు రావని అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి రామ్ మనోహర్ నారాయణ అభిప్రాయపడ్డారు. అయితే మైనర్ బాలిక లైంగిక వేధింపుల కేసులో ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ తీర్పును సుమోటోగా సర్వోన్నత న్యాయస్థానం విచారణకు చేపట్టింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ ధర్మాసనం ఈ కేసును విచారణ చేపట్టింది. ఈ నెల 17న ఓ కేసు విచారణ సందర్భంగా హైకోర్టు జడ్జి జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ చేసిన వ్యాఖ్యలు న్యాయస్థానాల పట్ల గౌరవాన్ని తగ్గించేలా ఉన్నాయంటూ మేధావుల దగ్గరి నుంచి సామాన్యుల దాకా ఆందోళన వ్యక్తం చేశారు. "అలహాబాద్ హైకోర్టు తీర్పు కాపీ చదువుతుంటే బాధేస్తోంది. ఇదొక సున్నితమైన అంశం అనే పట్టింపులేకుండా తీర్పు ఇచ్చారు. ఇదేదో క్షణికావేశంలో చేసింది కూడా కాదు. తీర్పును నాలుగు నెలలపాటు రిజర్వ్ చేసి మరీ వెల్లడించారు. అంతే.. సరైన స్పృహతోనే ఈ తీర్పు వెల్లడించినట్లు స్పష్టమవుతోంది. సాధారణంగా ఇలాంటి పరిస్థితుల్లో తీర్పుపై స్టే విధించేందుకు మేం బాగా ఆలోచిస్తుంటాం. కానీ, తీర్పు కాపీలోని 21, 24, 26 పేరాలు చదివాక.. అమానుషంగా అనిపించింది. అందుకే స్టే విధిస్తున్నాం" అని సుప్రీం కోర్టు వెల్లడించింది. ధర్మాసనం వ్యాఖ్యలతో సాలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సైతం ఏకీభవించారు. ఈ తరుణంలో జస్టిస్ గవాయ్ కలుగజేసుకుని ఇది తీవ్రమైన అంశం. సున్నితమైన అంశంగా



భావించకుండా సదరు జడ్జి తీర్పు ఇచ్చారు. న్యాయమూర్తి వ్యాఖ్యలు అమానవీయంగా ఉన్నాయి. ఆయన గురించి ఇలా మాట్లాడుతున్నందుకు క్షమించాలి" అని తుషార్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

**అలహాబాద్ హైకోర్టు జడ్జి తీర్పుపై స్టే ఇచ్చిన సుప్రీంకోర్టు**

వీ ద విమెన్ ఆఫ్ ఇండియా అనే సంస్థ ఆందోళనలు.. బాధితురాలి తల్లి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న సర్వోన్నత న్యాయస్థానం సుమోటోగా కేసు దర్యాప్తు చేపట్టింది. అయితే ఆసక్తికరమైన అంశం ఏంటంటే.. అలహాబాద్ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో ఇంతకు ముందే ఓ పిటిషన్ దాఖలైంది. అయితే జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ ప్రసన్న బీ వరాలే దానిని విచారణకు స్వీకరించలేదు.

**కేసు నేపథ్యం ఇదే..**

2021 నవంబరులో.. ఉత్తరప్రదేశ్‌లోని కసగంజ్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ, తన 11 ఏళ్ల కుమార్తెతో కలిసి బంధువుల ఇంటి నుంచి తిరిగివస్తోంది. అదే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు లిఫ్ట్ పేరిట ఆ బాలికను తమతో బైక్‌లపై తీసుకొచ్చారు. మార్గమధ్యంలో ఆమెను అసభ్యంగా తాకుతూ వేధింపులకు గురిచేశారు. ఆపై అత్యాచారానికి యత్నించారు. బాలిక అరుపులు విని అటుగా వెళ్తున్నవారు రావడంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. విషయం తెలుసుకున్న బాధితురాలి కుటుంబసభ్యులు పోలీసులను ఆశ్రయించడంతో నిందితులపై కేసు నమోదు చేశారు. అనంతరం ఈ కేసు అలహాబాద్ హైకోర్టుకు చేరింది. ఇటీవల దీనిపై విచారణ జరిపిన జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ్ మిశ్రా సంచలన వ్యాఖ్యలు చేశారు. మహిళ ఛాతీని తాకినంత మాత్రాన.. పైజామా తాడు తెంపినంత మాత్రాన అత్యాచార యత్నం కిందకు రాదంటూ పేర్కొన్నారు. తద్వారా నిందితులు చేసిన నేరాలు పోక్సో చట్టంలోని సెక్షన్ 18, సెక్షన్ 376 కిందకు రావని చెబుతూనే.. అదే చట్టంలోని సెక్షన్ 9/10 (తీవ్రమైన లైంగిక వేధింపులు), సెక్షన్ 354-బి (మహిళల గౌరవాన్ని దెబ్బతీసే ఉద్దేశంతో దాడి) కింద కేసులు నమోదు చేసి విచారించాలని ఆదేశించారాయన.

# అద్దెంటి కుర్రాడితో భార్య అలా..
# కట్ చేస్తే ఏడడుగుల గోతిలో..

**రోహ్‌తక్:** హర్యానాలో దారుణ ఘటన వెలుగు చూసింది. ఇంట్లో అద్దెకు ఉంటున్న వ్యక్తితో తేన భార్య వావాహేతర సంబంధం పెట్టుకుందనే కారణంగా సదరు వ్యక్తిని భర్త దారుణంగా హత్య చేశాడు. అతడు బతికి ఉండగానే ఓ పొలంలో గొయ్యి తీసి పాతిపెట్టాడు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. వివరాల ప్రకారం.. హర్యానాలోని రోహ్‌తక్‌లో జగ్‌దీప్ అనే వ్యక్తి హరిదీప్ ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. యోగా గురువైన హరిదీప్.. హర్యానాలోని మస్త్‌నాథ్ యూనివర్సిటీలో యోగా బోధిస్తుంటాడు. అయితే, హరిదీప్.. జగదీప్ ఇంట్లో అద్దెకు ఉంటూ.. అతడి భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఈ విషయం హరిదీప్‌కు తెలియడంతో ఆగ్రహంతో రగిలిపోయాడు. ఈ క్రమంలో హరిదీప్ తన స్నేహితులతో కలిసి జగ్‌దీప్‌ను కిడ్నాప్ చేశాడు. అనంతరం, హరిదీప్ బతికి ఉండగానే ఓ పొలంలో గొయ్యి తీసి పాతిపెట్టాడు. బోర్ వెల్ కోసం అని ముందుగానే కార్మికులకు చెప్పి ఏడు అడుగులు గొయ్యి తవ్వించాడు. ఇదిలా ఉండగా.. హరిదీప్ చనిపోయిన పది రోజుల తర్వాత అతడు కనిపించడం లేదంటూ పోలీసులు ఫిర్యాదు వచ్చింది. దీంతో, దర్యాప్తు చేపట్టిన పోలీసులకు వివాహేతర సంబంధం గురించి తెలిసింది. దీంతో, జగదీఫ్ కాల్ డేటా, రికార్డింగ్‌లను పరిశీలించిన తర్వాత అతని స్నేహితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణ చేపట్టగా హత్య చేసినట్లు ఒప్పుకున్నారు. ఈ హత్య ఉదంతం గతేడాది



డిసెంబర్‌లో చోటుచేసుకోగా.. తాజాగా వెలుగులోకి వచ్చింది. హత్య జరిగిన మూడు నెలల తర్వాత మృతదేహాన్ని బయటకు తీశారు. పోస్టుమార్టం? కోసం మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించినట్టు పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో సంబంధం ఉన్న వారిని అరెస్ట్ చేస్తామన్నారు. ఇక, తాజాగా ఈ ఘటన బయటకు రావడంతో స్థానికంగా హాట్ టాపిక్‌గా మారింది.

# రాణా సంగపై వ్యాఖ్యలు..
# సమాజ్‌వాదీ ఎంపీ నివాసంపై కర్ణిసేన దాడి

**ఆగ్రా:** రాజ్‌పుత్ పాలకుడు రాణా సంగపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రామ్జీలాల్ సుమన్ పై కర్ణిసేన కార్యకర్తలు కన్నెర్ర చేశారు. ఉత్తరప్రదేశ్‌లో ఆగ్రాలో ఉన్న రామ్జీలాల్ నివాసంపై బుధవారం మధ్యాహ్నం దాడి చేశారు. కర్ణిసేన సభ్యులు బుల్డోజర్ తీసుకుని ఆయన నివాసానికి చేరుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. దీనికిముందు, రాణా సంగాపై ఎంపీ చేసిన వ్యాఖ్యలకు అభ్యంతరం తెలుపుతూ మధ్యప్రదేశ్ సమాజ్‌వాదీ పార్టీ కార్యాలయం వెలుపల కర్ణిసేన సభ్యులు నిరసనకు దిగారు. ఎంపీ ముఖానికి నలుపురంగు పూసి, చెప్పులతో కొట్టిన వ్యక్తికి రూ.5 లక్షలు రివార్డు ఇస్తామని కూడా కర్ణిసేన రాష్ట్ర విభాగం ప్రకటించింది. కాగా, భోపాల్‌లోని తులసీ నగర్ ప్రభుత్వ క్వార్టర్‌లో ఉన్న తమ పార్టీ కార్యాలయంపై నిరసనకారుల దాడిని ఎస్పీ మధ్యప్రదేశ్ యూనిట్ ఖండించింది. కార్యాలయం వెలుపల ఉన్న పార్టీ బ్యానర్లు, పోస్టర్లు ధ్వంసం చేసినట్టు చెప్పింది. టీటీ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జి సుంధీర్ అర్జారియా మాట్లాడుతూ, సమాజ్‌వాదీ పార్టీ కార్యాలయం వెలుపల కార్యకర్తలు దిష్టిబొమ్మను



తగులబెట్టినట్టు చెప్పారు. బ్యానర్లు, పోస్టర్లు ధ్వంసం ఏమీ జరగలేదని, చిన్నపాటి నిరసన మాత్రమే తెలిపారని, కేసు ఏమీ పెట్టలేదని చెప్పారు. ఉదయం 7.15 గంటలకు నిరసనకారులు దాడికి పాల్పడినట్టు సమాజ్‌వాదీ పార్టీ జాతీయ ప్రతినిధి యష్ భారతీయ తెలిపారు.

**రాణా సంగపై రామ్జీలాల్ సుమన్ ఏమన్నారు?**

ఈనెల 21న రాజ్యసభలో రామ్జీలాల్ సుమన్ మాట్లాడుతూ, రాజ్‌పుత్ పాలకుడు రాణా సంగను 'దేశద్రోహి' అని విమర్శించారు. భారతీయ ముస్లింలు బాబర్‌ను ఆదర్శంగా భావించరని, అసలు ఇబ్రహీం లోడిని ఓడించడానికి బాబర్‌ను భారతదేశానికి ఆహ్వానించనది మేవార్ పాలకుడేనని అన్నారు. అలాంటి రాణా సంగను హిందువులు ఎందుకు విమర్శించరని ప్రశ్నించారు. ముస్లింలను బాబర్ వారసులని పిలిస్తే హిందువులు 'దోశద్రోహి' రాణా సంగ వారసులు అయి ఉండాలన్నారు. ఆయన వ్యాఖ్యలపై హిందూ సంస్థలు తీవ్ర నిరసన తెలిపాయి. తమ పార్టీ ఎంపీ వ్యాఖ్యలను ఆ పార్టీ సుప్రీం అఖిలేష్ యాదవ్ సమర్థిస్తూ, చరిత్రలోని ఒక అంశాన్నే ఎంపీ ప్రస్తావించారని, చరిత్రను తామేమీ రాయలేదని అన్నారు.

## 'లోక్ సభలో నాకు మైకు ఇవ్వడం లేదు'



**ఢిల్లీ:** కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నా స్పీకర్ మైక్ ఇవ్వడం లేదు. నేను మాట్లాడితే ఆయన పారిపోతున్నారని' ఎద్దేవా చేశారు. లోక్‌సభలో తన ప్రసంగంపై రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు. 'సభలో స్పీకర్ ఓం బిర్లా తాను మాట్లాడేందుకు అనుమతించడం లేదని, కార్యకలాపాలను నిర్వహించడానికి ఇది సరైన మార్గం కాదని అన్నారు. 'ఏం జరుగుతుందో నాకు తెలియదు. నాకు మాట్లాడే అవకాశం ఇవ్వమని ఆయన్ని అభ్యర్థించాను. కానీ అతను (స్పీకర్) పారిపోయాడు. ఇది సభను నడపడానికి మార్గం కాదు. ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ నా గురించి అసత్యాలు మాట్లాడుతున్నారు. సభను వాయిదా వేస్తున్నారు. ఇదంతా ఎందుకు. ప్రతిపక్ష నాయకుడికి సభలో ప్రసంగించడానికి అవకాశం ఇవ్వడమే ఈ సమావేశం ఉద్దేశ్యం. నేను లేచి నిలబడినప్పుడల్లా నాకు మాట్లాడేందుకు అనుమతి ఇవ్వడం లేదు. మేం ఏం చెప్పాలని అనుకుంటున్నామో అది చెప్పాలి. అందుకు మైక్ ఇవ్వాలి కదా. ఇవ్వడం లేదు. నేను ఏం చేయలేదు. నిశ్శబ్దంగా కూర్చున్నాను. అరె ఒక్క మాట కూడా మాట్లాడలేదు. 7-8 రోజులుగా నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. లోక్‌సభలో ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వకుండా ఉండేందుకు కుట్ర జరుగుతోంది. ఆ రోజు కూడా అంతే ప్రధాని మోదీ కుంభమేళా గురించి మాట్లాడారు. ఆ సమయంలో నేను నిరుద్యోగం గురించి ప్రధాని మోదీని ప్రశ్నించాలని అనుకున్నాను. కానీ నాకు అనుమతి ఇవ్వలేదు. స్పీకర్ విధానం ఏంటో నాకు తెలియదు. కానీ మమ్మల్ని మాట్లాడటానికి అనుమతించడం లేదు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం' అని రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు.

## రామనవమికి పంబన్ బ్రిడ్జిని ప్రారంభించనున్న మోదీ



**న్యూఢిల్లీ:** ఏప్రిల్ 6వ తేదీ శ్రీరామ నవమి సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రామేశ్వరంలోని రామనాథస్వామి ఆలయం సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. అధునాతన ఇంజనీరింగ్ అద్భుతంగా నిర్మించిన కొత్త పంబన్ బ్రిడ్జి ని ప్రారంభిస్తారు. తమిళనాడులోని సముద్ర తీరంలో ఉన్న చారిత్రక పంబన్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ స్థానంలో అదే పేరుతో కొత్త పంబన్ బ్రిడ్జిని నిర్మించారు. ఆధునిక ఇంజనీరింగ్‌తో ప్రజలను, ప్రదేశాలను అనుసంధానిస్తూ వర్టికల్ లిఫ్ట్ విధానంలో భారత్‌తో నిర్మించి తొలి రైల్వే బ్రిడ్జి ఇదే కావడం విశేషం. వేగం, భద్రత, ఆవిష్కరణల కోసం రూపొందించిన బ్రిడ్జి ఇందంటూ రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇటీవల ఆ ఫోటోలను విడుదల చేశారు. దేశంలోని ప్రధాన భూభాగాన్ని తమిళనాడులోని రామేశ్వరం ద్వీపానికి ఈ బ్రిడ్జి కలుపుతుందని ఆయన తెలిపారు. ఈ వంతన మధ్యలో భారీ ఓడలు వచ్చినప్పుడు తెరుచుకునేలా ప్రత్యేక గేట్లు కూడా ఏర్పాటు చేశారు. కాగా, కొత్త పంబన్ బ్రిడ్జి ప్రారంభం కాగానే పాత వంతెనపై రాకపోకలు నిలిచిపోనున్నాయి. ఈ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2019 నవంబర్‌లో శంకుస్థాపన చేశారు. 2020 ఫిబ్రవరిలో నిర్మాణం ప్రారంభమైంది. కోవిడ్ కారణంగా జాప్యం చోటచేసుని ఏప్రిల్‌లో ప్రారంభానికి ముస్తాబవుతోంది.

## అస్సలు భయపడడు..
## కునాల్ కామ్రాపై సంజయ్ రౌత్

**ముంబై:** అనుచిత వ్యాఖ్యల వివాదంలో చిక్కుకున్న స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రాకు శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ బాసటగా నిలిచారు. కామ్రా ఎలాంటి బెదిరింపులు భయపడే వ్యక్తికాదని అన్నారు. కామెడీ షోలో ఉప ముఖ్యమంత్రిని ఏక్‌నాథ్ షిండేను ద్రోహిగా కామ్రా పోల్చడంతో పాటు 'దిల్



తో పాగల్ హై' అనే హిందీ పాటలోని చరణాలను మహారాష్ట్ర రాజకీయాలకు అనుగుణంగా పేరడీ చేసి పాడటం వివాదానికి కారణమైంది. దీంతో హాబిటాట్ స్టూడియోపై శివసేన కార్యకర్తలు విరచుకుపడి ధ్వంసానికి పాల్పడ్డారు. ఈ క్రమంలో తనను చంపుతామంటూ సుమారు 500 బెదిరింపు కాల్స్ వచ్చినట్టు కామ్రా చెబుతున్నారు.

**ఆయన లొంగడు..**

ఈ వివాదంపై సంజయ్ రౌత్ స్పందిస్తూ.. "కునాల్ కామ్రాను ఎవరు బెదిరిస్తున్నారో నాకు తెలియదు. కామ్రా చాలా ఏళ్లుగా నాకు తెలుసు. ఆయన బెదిరింపులకు భయపడే కళాకారుడు కాదు. ఆయన లొంగిపోయే ప్రసక్తే లేదు. తలవంచడం, భయపడటం కంటే ప్రాణాలివ్వడానికే ఇష్టపడతాడు. బెదిరింపులకు పాల్పడే వారు మాత్రం ఎల్లకాలం బెదిరిస్తూ పోలేరు"అని అన్నారు. వ్యక్తిగత దాడులకు పాల్పడటం భావ ప్రకటనా స్వేచ్ఛ కాదని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ చేసిన వ్యాఖ్యలపై రౌత్ స్పందిస్తూ, జనం ఏది పడితే అది మాట్లడటం భావ ప్రకటనా స్వేచ్ఛ కాదనే విషయంలో యోగితో తాను ఏకీభవిస్తానని అన్నారు. "అయినా కామ్రా ఏమన్నారు? ఆయన ఎవరి పేరునూ ప్రస్తావించ లేదు. మహారాష్ట్రలోని పరిస్థితులను హాస్య ధోరణిలో చెప్పారు. నేను కూడా తరచు కుమార్ విశ్వాస్, సురేంద్ర శర్మ కవిత్వాలు చదువుతాను. వాళ్ల రచనల్లోనూ సెటైర్ ఉంటుంది. కామ్రా వ్యాఖ్యల పేరుతో ఆస్తులను ధ్వంసం చేయడం మాత్రం మాత్రం సమర్థనీయం కాదు" అని సంజయ్ రౌత్ అన్నారు. కామ్రా వివాదాస్పద వ్యాఖ్యలపై ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో ఆయనను విచారణ అధికారి ముందుకు హాజరుకావాలని ముంబై పోలీసులు మంగళవారం నోటీసులు ఇచ్చారు. అయితే తనకు వారం రోజులుగా ఇవ్వాల్సిందిగా ఆయన అభ్యర్థించారు. ఆ విజ్ఞప్తిని ముంబై పోలీసులు బుధవారంనాడు తోసిపుచ్చుతూ మరోసారి నోటీసులు ఇచ్చారు.

సూర్య

గురువారం 27 మార్చి 2025

# అసెంబ్లీలో రచ్చ రచ్చ.

-మొదటిపేజీ తరువాయి

శ్రీధర్‌బాబు అన్నారు. మాజీ మంత్రి హరీష్‌రావు అసెంబ్లీ బయట మీడియాతో మాట్లాడుతూ, కోర్టులో కేసు నడుస్తుండగా సీఎం రేవంత్ సభలో మాట్లాడారని.. అది రూల్స్‌కు వ్యతిరేకమన్నారు. కోర్టులో కేసు నడుస్తుంటే.. సీఎం రేవంత్ రెడ్డి తీర్పు ఇచ్చారు. తీర్పు సుప్రీంకోర్టు ఇస్తుందా? రేవంత్ ఇస్తారా?. ముఖ్యమంత్రి తన పరిధిని దాటి ప్రివిలేజ్ కిందికి వస్తది. సీఎం వ్యాఖ్యలపై పాయింట్ ఆఫ్ ఆర్డర్ చేశాం. సీఎం వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశాం. మాకు అవకాశం ఇవ్వనందున సభ నుంచి వాకౌట్ చేశామని ఆయన పేర్కొన్నారు.

"సీఎం రేవంత్‌రెడ్డి రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడ్డారు. సీఎం వ్యాఖ్యలను సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్తాం. సూచనల కోసం మైక్ ఇవ్వాలని సీఎం సూక్తులు చెప్పారు. సూచనలు చెప్తాం.. అంటే మైక్ ఇవ్వడం లేదు. బెట్టింగ్ యాప్‌ను గతంలోనే బీఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేస్తూ జీవో ఇచ్చింది. ఈ పదిహేను నెలల్లో బ్యాటింగ్ యాప్స్‌ను అరికట్టడంలో ఈ ప్రభుత్వం విఫలమైంది. ఈ ప్రభుత్వం వచ్చాక బెట్టింగ్ యాప్స్ కారణంగా ఆత్మహత్యలు ఎక్కువ అయ్యాయి. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా ఫెయిల్ అయింది. ప్రతీ పదిహేను నిమిషాలకు ఒక హత్యాచార ఘటనలు జరుగుతున్నాయి. హైదరాబాద్‌లో 50 శాతం సీసీటీవీలు పనిచేయడం లేదు. పోలీస్ వాహనాలకు డీజీల్ కోసం ప్రభుత్వం పైసలు ఇవ్వడం లేదు" అని హరీష్‌రావు వ్యాఖ్యానించారు.

### కేటీఆర్ వ్యాఖ్యలపై దుమారం.. భట్టి ఆవేదన

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన 'కమీషన్' వ్యాఖ్యలు తెలంగాణ అసెంబ్లీలో దుమారం రేపాయి. కేటీఆర్(%ఖు=%) వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ సభ్యులు ఆందోళన చేపట్టారు. ఈ వ్యాఖ్యలపై మండిపడ్డ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. క్షమాపణలు చెప్పాలని కేటీఆర్‌ను డిమాండ్ చేశారు. ఈ క్రమంలో భట్టి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఆందోళనకు దిగడంతో సభలో గందరగోళం నెలకొంది. చివరకు కేటీఆర్ వ్యాఖ్యలను ప్యానెల్ స్పీకర్ రికార్డుల నుంచి తొలగించడంతో నిరసనగా బీఆర్ఎస్ వాకౌట్ చేసి అసెంబ్లీ బయట నిరసనలు కొనసాగించింది. తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా కేటీఆర్ మాట్లాడుతూ.. "మంత్రులకు సంయమనం ఉండాలి. ప్రభుత్వ హామీలు అమలు చేయకుంటే అడుగుతాం. 30 శాతం కమిషన్ అని వాళ్ల ఎమ్మెల్యేలే అంటున్నారు" అని అనడంతో సభలో అలజడి రేగింది. కేటీఆర్ వ్యాఖ్యలపై ఉపముఖ్యమంత్రి భట్టి స్పందిస్తూ.. ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదన్నారు. "కమీషన్లు తీసుకున్నట్లు నిరూపించాలి. సభలో కమీషన్లపై ఆధారాలతో చూపించాలి. కేటీఆర్ ఆధారాలు నిరూపించకపోతే క్షమాపణ చెప్పాలి.



కేటీఆర్ మాట్లాడితే డెమోక్రసీ అంటున్నాడు. కానీ, ఇలా మాట్లాడతాడని ఊహించలేదు.

.. సభలో మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి. మీలాగా బరితెగించి రాజకీయాలు చేయడం లేదు. కాంట్రాక్టు బిల్లులు ఇవ్వకుండా పోయింది ఎవరు? ఇప్పుడొచ్చి అడ్డగోలుగా మాట్లాడుతున్నారా? చర్చ వాస్తవంగా జరగాలే తప్ప పక్కదారి పట్టించేలా ఉండకూడదు" అని అన్నారు. ఈ క్రమంలో.. కేటీఆర్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలి అని ప్యానెల్ స్పీకర్‌ను కోరారు. అయితే.. భట్టి వ్యాఖ్యలను ఖండించిన బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. కేటీఆర్‌ను తాను విమర్శించలేదన్న భట్టి.. ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి అని మాత్రమే అన్నానని, అన్ పార్లమెంటరీ పదాలను ఉపయోగించలేదని భట్టి వివరణ ఇచ్చారు. అయినప్పటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్ సభ్యులోటాపోటీ నినాదాలు కొనసాగాయి. భట్టి వ్యాఖ్యలను ఖండిస్తూ బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. అసెంబ్లీ ఎంట్రీ 4 మెట్ల మీద కూర్చుని "వద్దు రా నాయనా ఈ 30 శాతం కమిషన్ ప్రభుత్వం" అంటూ బయట నినాదాలు చేశారు. ఈ క్రమంలో మార్షల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.

### కేటీఆర్ వ్యాఖ్యల తొలగింపు

"కేటీఆర్ వ్యాఖ్యలతోనే ఈ గొడవ మొదలు అయింది. కేటీఆర్ వ్యాఖ్యలకు ఆవేదనతో డిప్యూటీ సీఎం మాట్లాడారు. కేటీఆర్ అన్‌పార్లమెంటరీ పదాన్ని వాడారు. వాటిని రికార్డుల నుంచి తొలగిస్తాం. సీనియర్ సభ్యులుగా ఉండి ఇలాంటి నిరసనలు చేయడం కరెక్ట్ కాదు" అని ప్యానెల్ స్పీకర్ అన్నారు.

భూ భారతి, ధరణిపై అసెంబ్లీలో మాటల యుద్ధం

తెలంగాణ అసెంబ్లీలో వాడివేడిగా మాటల యుద్ధం నడుస్తోంది. అసెంబ్లీలో ధరణి, భూ భారతి అంశంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య చర్చ జరుగుతోంది. దీంతో, సభలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. సభలో నినాదాలు కొనసాగుతున్నాయి. ఈరోజు అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ధరణి, భూ భారతి అంశం చర్చకు వచ్చింది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ..'భూములపై రైతులకు హక్కు కల్పించింది కాంగ్రెస్ పార్టీనే. భూ రక్షణ కోసం ఏదైనా జరిగింది అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిందే. కబ్జా కాలం ఇచ్చి పేదలకు హక్కులు ఇచ్చాం. ధరణితో పేదల భూములను బీఆర్ఎస్ లాక్కుంది. భూస్వాముల చట్టం ధరణి. లక్షల ఎకరాల భూములు వివాదంలో ఉండడానికి కారణం బీఆర్ఎస్.రైతుల హక్కులను కాల రాశారు.

పల్లా రాజేశ్వర్‌రెడ్డి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. సాయుధ పోరాట స్ఫూర్తితోనే కాంగ్రెస్ భూములపై హక్కులు కల్పిస్తూ వస్తోంది. దున్నేవాడితే భూమి కదా సాయుధ పోరాట నినాదం. ఒక్క కలం పోటుతో భూమిపై హక్కులు లేకుండా చేసిన దుర్మార్గమైన చట్టమే ధరణి. బంగాళాఖాతంలో ధరణిని వేస్తామని చెప్పాం. బంగాళాఖాతంలో వేశాం.. కొత్త చట్టం తెచ్చాం. జమాబందీ వల్ల లాభం తప్ప నష్టం లేదు. ప్రతీ సంవత్సరం రెవెన్యూ సదస్సులు నిర్వహించడం వల్ల సమస్యలు పరిష్కారం అవుతాయి.

### భూ భారతి కాదు.. భూ హారతి: పల్లా రాజేశ్వర్ రెడ్డి

భూ భారతిపై కాంగ్రెస్ ఎన్నికలకు వెళ్తే.. మేము కూడా ధరణిపైనే ఎన్నికలకు వెళ్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చింది భూ భారతి కాదు భూ హారతి. జమాబంది పేరుతో మరో దుకాణం తెరిచింది. ఇప్పుడు జమాబంది ఎందుకో ప్రభుత్వం చెప్పాలి.

# ఘట్ కేసర్‌కు మారనున్న గులాబీ మీటింగ్

హైదరాబాద్ : బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల్ని వరంగల్ బదులు ఘట్‌కేసర్‌లో నిర్వహించాలని ఆ పార్టీ భావిస్తోంది. తొలుత వరంగల్‌లో నిర్వహిస్తారని ప్రచారం జరగడంతో ఈ మేరకు స్థానిక బీఆర్ఎస్ నేతలు వరంగల్ రింగ్ రోడ్డును ఆనుకుని ఉన్న దేవన్నపేట, కడిపికొండ సమీపంలోని భట్టుపల్లి స్థలాన్ని కూడా పరిశీలిస్తున్నారు.అనూహ్యంగా పార్టీ అధినేత కేసీఆర్ సభ నిర్వహణ స్థలాన్ని మార్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. మేడ్చల మల్కాజ్ గిరి జిల్లా పరిధి ఘట్ కేసర్ సమీపంలో సభ నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిసింది. ఈ మేరకు అక్కడి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు సభ నిర్వహణకు అనువైన స్థలాన్ని పరిశీలించాల్సిందిగా సూచించినట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. సభా స్థలం మార్పుపై అధికారికంగా పార్టీ నుంచి ఎలాంటి నిర్ణయం వెలువడనప్పటికీ.. ఘట్ కేసర్ ను ఫైనల్ చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ 2001 ఏప్రిల్ 27వ తేదీన ఆవిర్భవించగా.. పార్టీ ఏర్పడి 20 ఏళ్లు అవుతున్న సందర్భంగా 2021 నవంబర్ 29 దీక్ష దివస్ రోజున 'విజయ గర్జన సభ' పేరున భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు అప్పట్లో పార్టీ సన్నాహాలు చేసింది. ఈ మేరకు వరంగల్ నగర శివారులోని దేవన్నపేట సమీపంలో ఉన్న నిరుప్ నగర్ తండా స్థలాన్ని పరిశీలించారు. మొత్తంగా 1100 ఎకరాల్లో సభ నిర్వహించేలా ప్లాన్ వేశారు.అందులో 300 ఎకరాల్లో సభా ప్రాంగణం, నాలుగు చోట్లా 800 ఎకరాల్లో వెహికిల్ పార్కింగ్ కోసమని అంచనా వేశారు. కానీ అప్పటికే ఆ చుట్టుపక్కల మొత్తం రైతులు వరి, పత్తి, తదితర పంటలు సాగు చేసుకుంటుండగా, ఆ పొలాలన్నీ చదును చేసేందుకు ప్రయత్నించారు. దీంతో అక్కడి రైతులు తీవ్రంగా వ్యతిరేకించి, ఆందోళనలు చేపట్టారు.రోడ్డెక్కి నిరసనలు చేపట్టడంతో పాటు పొలాల వద్దే మకాం ఏర్పాటు చేసుకుని తమ భూములను చదును చేయకుండా కాపలా ఉన్నారు. అప్పటి ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు ఇలా.. ఎవరు వచ్చినా అడ్డుకుని తమ నిరసనను వెల్లగక్కారు. కాగా అప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడం, అంతలోనే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో విజయ గర్జన సభను పార్టీ వాయిదా వేసుకోవాల్సి వచ్చింది.గతంలో విజయ గర్జన సభ రద్దు కాగా.. పార్టీ




ఏర్పడి 25 ఏళ్లు అవుతున్న సందర్భంగా 2025 ఏప్రిల్ 27న నిర్వహించనున్న రజతోత్సవ సంబరాలను పార్టీ అధిష్టానం మరోసారి వరంగల్ నే ఎంచుకుంది. ఈ మేరకు కొద్ది రోజుల కిందట పార్టీ అధినేత కేసీఆర్ పార్టీ నేతలతో సమావేశమై వరంగల్ లో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆదేశించారు. దీంతో ఆ పార్టీ నేతలు దేవన్నపేట, భట్టుపల్లి ప్రాంతాల్లోని స్థలాలను పరిశీలిస్తున్నారు.అక్కడి రైతులతో మాట్లాడి స్థలాలను వెకెట్ చేయించే ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ఇంతలోనే పార్టీ నిర్ణయం మారినట్లు తెలుస్తోంది. పార్టీ అధినేత కేసీఆర్ రజతోత్సవ సంబరాలను హైదరాబాద్ కు అతి సమీపంలో ఉన్న మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా పరిధి ఘట్ కేసర్ లో నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఈ మేరకు అక్కడి ఎమ్మెల్యే మల్లారెడ్డికి సమాచారం అందించినట్లు సమాచారం. సభ నిర్వహణకు స్థలం పరిశీలించాల్సిందిగా సూచించడంతో మల్లారెడ్డి ఈ మేరకు ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు తెలిసింది.ఓ వైపు వరంగల్ లో సభ నిర్వహణ కోసం దేవన్నపేట సమీపంలో ప్రాంతాన్ని పరిశీలిస్తుండగా, మరో వైపు ఘట్ కేసర్ పేరు అనూహ్యంగా తెర మీదకు వచ్చింది. దీంతో సభ ఎక్కడ జరుగుతుందోననే చర్చ జరుగుతోంది. హైదరాబాద్ కు దగ్గర్లో ఉన్న ఘట్ కేసర్ లో నిర్వహిస్తారా.. లేదా గతంలో వరంగల్ విజయ గర్జన సభ క్యాన్సిల్ అయ్యింది కాబట్టి వరంగల్ లోనే నిర్వహిస్తారా అనేది హాట్ టాపిక్ గా మారింది.కాగా రెండు, మూడు చోట్ల స్థలాన్ని పరిశీలించి, ఎక్కడ అనుకూలంగా ఉంటే అక్కడే సభ నిర్వహించే అవకాశం ఉంటుందని పార్టీ నాయకులు అంటున్నారు. కాగా సభ నిర్వహణ స్థలం మార్పుపై అధికారికంగా గులాబీ పార్టీ నాయకులు ఇంతవరకు స్పందించకపోవడంతో వరంగల్ లోనే సభ ఉంటుందని స్థానిక నాయకులు చెబుతున్నారు. మరి పార్టీ అధినేత సభ నిర్వహణపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో.. ఏ స్థలాన్ని ఫైనల్ చేస్తారో చూడాలి.

## ఆన్‌లైన్ బెట్టింగ్‌పై కఠిన చర్యలు

-మొదటిపేజీ తరువాయి

సవరించాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. బెట్టింగ్ నేరస్తుల పట్ల ప్రభుత్వం కఠినంగా ఉంటుందని స్పష్టం చేశారు. నేరస్థులను కఠినంగా శిక్షించడానికి ప్రతిపక్షాలు సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. గుట్కా వంటి నిషేధిత పదార్థాల సరఫరా పెరిగిందని తెలుస్తోందన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, రమ్మీకి ప్రచారం కల్పించినవారిని విచారించామని.. ప్రచారం చేసిన వారిని ప్రశ్నించడంతోనే సమస్య పరిష్కారం కాదన్నారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఏర్పాటుతో అడ్డుకట్ట వేయాలని నిర్ణయించామన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ నేరాల్లో ఏ రకంగా భాగస్వామ్యం ఉన్నా చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

గతంలో వామన్ రావు దంపతులను నరికిచంపారని.. అయితే అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. గత సర్కార్ హయాంలో దిశ ఘటన జరిగిందన్నారు. 2020 దేశంలో మహిళలపై జరిగిన ఘటనపై నాలుగో స్థానంలో తెలంగాణ ఉందన్నారు. జూబ్లీహిల్స్ పబ్‌లో మైనర్ బాలికపై అత్యాచార ఘటనలో బీఆర్ఎస్ నేతల కొడుకులు ఉన్నారని తెలిసిందే అని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నప్పుడే పెట్టుబడులు వస్తాయన్నారు. రాష్ట్ర అభివృద్ధి జరగకుండా దురుద్దేశ్యంతో ప్రతిపక్షం ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. స్వార్థం కోసం ప్రభుత్వం మీద.. అభివృద్ధి మీద యాసిడ్ దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుట్రలు మానుకోవాలని.. విజ్ఞతతో మాట్లాడాలని హితవుపలికారు. ప్రతిపక్షాలకు సామాజిక బాధ్యత లేదా అని ప్రశ్నించారు. తెలంగాణను ఆదర్శంగా నిలపాలని చేస్తుంటే.. దురుద్దేశ్యంతో అడ్డుపడుతున్నారన్నారు. ధరల నియంత్రణలో తెలంగాణ నంబర్ వన్‌గా ఉందన్నారు. కడుపునిండా విషం పెట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

కేసీఆర్ కుటుంబంలో ఉండే పోటీ రాష్ట్రానికి శాపంగా మారిందన్నారు. వారు కోరుకున్నట్లు ఎన్నికలు రావన్నది గుర్తుంచుకోవాలని తెలిపారు. కేసీఆర్ వచ్చి కలిసినా గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడుతానన్నారు. పద్మారావు , కృష్ణమోహన్ రెడ్డి, యాదయ్య వచ్చి కలిశారని.. మంచిని మంచి అంటాము.. చెడును చెడు అంటామని తెలిపారు. తమను బద్నాం చేస్తే మంచిది కాదన్నారు. ముసుగు తొడుక్కుని వ్యవరించవద్దంటూ హితవుపలికారు. 'మేము వివక్ష చూపము.. ఉత్తుత్తి బడ్జెట్.. ఊదరగొట్టే బడ్జెట్ మేముపెట్టలేదు. చేసిందే చెబుతాం.. చేసేదే చెబుతాం. గతంలో కాగితాల మీద బడ్జెట్ పెట్టారు. కాగ్ మొట్టికాయలు వేసినా వారు మారలేదు' అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## పీఆర్‌పీ చికిత్స ఓ భారీ స్కామ్..

-మొదటిపేజీ తరువాయి

ఆసుపత్రులకు చెందిన సుమారు 75 మంది ఆర్థోపెడిక్ సర్జన్లు టీఎమ్‌సీకి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. పీఆర్‌పీ చికిత్స ప్రభావం, రోగులకు దీన్ని సూచిస్తున్న వైనంపై తమకు ఫిర్యాదులు అందినట్టు టీఎమ్‌సీ చైర్మన్ డా.కే. మహేశ్ ధ్రువీకరించారు. గత నాలుగైదు దశాబ్దాలుగా ఉనికిలో ఉన్న పీఆర్‌పీ చికిత్స ప్రభావశీలతను రుజువు చేసే శాస్త్రపరమైన ఆధారాలేవీ లేవని వైద్యులు చెబుతున్నారు. పీఆర్‌పీ అనేది ప్లాసిబో మాత్రమేనని, దీనితో కార్టిలేజ్ కణజాలాన్ని పునరుత్పత్తి చేయడం సాధ్యం కాదని అన్నారు. పేషెంట్ల నుంచి సేకరించిన రక్తంతోనే పీఆర్‌పీ చికిత్స చేస్తారన్న విషయం తెలిసిందే. ఇందుకోసం రోగుల రక్తం నుంచి ప్లేట్‌లెట్స్ అనే కణాలను సేకరించి మళ్లీ రోగిలోని ప్రభావిత ప్రాంతంలో ఇంజెక్ట్ చేస్తారు. దీంతో, ఆ ప్రాంతంలో కణజాలం కోలుకుని, కొత్త కణజాలం పుట్టుకొచ్చి రోగి పరిస్థితి మెరుగవుతుందనేది ఈ చికిత్స వెనకున్న ప్రధాన భావన. జుట్టు రాలడాన్ని అరికట్టడానికి, కీళ్లనొప్పులకు చికిత్సగా పీఆర్‌పీని వినియోగిస్తుంటారు. అయితే, అర్హతలు లేని కొందరు ఆర్థరైటిస్‌కు చికిత్సగా పీఆర్‌పీని అనైతిక రీతిలో రోగులకు సూచిస్తున్నారని ఆర్థోపెడిక్ సర్జన్లు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదో విప్లవాత్మక ఔషధంగా ప్రచారం కల్పిస్తున్నారంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు. సెలబ్రిటీలతో తప్పుదోవ పట్టించే యాడ్స్ ఇస్తున్నారని కూడా అన్నారు. ఇవన్నీ చూసి కొందరు రోగులు అప్పులు చేసి, ఆస్తులు అమ్మి మరీ పీఆర్‌పీ చేయించుకుంటున్నారని అన్నారు. చివరకు పరిస్థితి మరింతగా దిగజారి ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.

## ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం తాత్కాలిక ఎదురుదెబ్బ

-మొదటిపేజీ తరువాయి

సారిస్తామని ఆయన స్పష్టం చేశారు. శాసనసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు లేవనెత్తిన అంశాలపై మంత్రి వివరణ ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఆనకట్టల రూపకల్పన, నిర్మాణం, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నట్లు ఆయన వెల్లడించారు. డీపీఆర్‌లో షీట్ పైల్స్ పేర్కొన్నప్పటికీ, నిర్మాణంలో సీకెంట్ ఫైల్స్ ఉపయోగించారని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో జరిగిన ప్రమాదం దురదృష్టకరమని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రపంచ స్థాయి నిపుణులను భాగస్వాములను చేసి సహాయక చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన మూడు గంటల్లోనే తాను స్వయంగా అక్కడకు చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించానని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా రెండు రోజుల క్రితం పరిస్థితిని సమీక్షించి, సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం తాత్కాలిక అవరోధమని, దీనిని పూర్తి చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఆయన స్పష్టం చేశారు. తమ్మిడిహట్టి ఆనకట్ట నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక, సాంకేతిక పరిశీలన ప్రస్తుతం కొనసాగుతోందని తెలిపారు. వీలైనంత త్వరగా పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. తక్కువ ఖర్చుతో, త్వరితగతిన ఎక్కువ ఆయకట్టుకు నీరందించే ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పేర్కొన్నారు.

## ఆ ముగ్గురిలో ఎవరు..?

-మొదటిపేజీ తరువాయి



కీలక నేతలైన కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి, పార్లమెంటరీ బోర్డు సభ్యుడు లక్ష్మణ్‌లతో చర్చించి.. నామినేషనల్ వేయించాల్సిందిగా పార్టీ అధిష్టానం నిర్ణయించినట్టు సమాచారం.కేంద్ర మంత్రి శోభకారంద్లాజేను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు, సంస్థాగత ఎన్నికలకు ఇంఛార్జిగా నియమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆమె తెలంగాణ రాష్ట్రంలో పర్యటించనున్నారు. హైదరాబాద్ కు చేరుకుని హైకమాండ్ సూచించిన నాయకుడి నుంచి నామినేషన్ స్వీకరించనున్నారు. ఒక్కటే నామినేషన్ దాఖలు చేసి అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎంపిక చేసి మోదీ నాయకత్వం అధికారికంగా ప్రకటించనుంది. ఇప్పటికే ఇదంతా పార్టీ అధిష్టానం చూసుకుంటుందని రాష్ట్ర బీజేపీ కీలక నేతలు చెబుతున్నారు.అయితే బీజేపీ పార్టీ రాష్ట్రంలో రోజురోజుకీ బలపడుతుండడంతో పార్టీ కొత్త చీఫ్ గా ఎవరు ఎంపిక అయితారో అని సొంత పార్టీ నాయకులు, ఇతర పార్టీల నేతలు, కార్యకర్తలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలోనే అధ్యక్షుడి ఎంపిక ఉత్కంఠను రేపుతోంది. మామూలుగా చీఫ్ రేసులో ఎంపీలు ముందుంటారు. ఇద్దరు, ముగ్గురు మినహా మిగిలిన ఎంపీలు అందరూ తమకంటే తమకు పార్టీ చీఫ్ పోస్టు కావాలని ఆశతో ఉన్నట్టు తెలుస్తోంది. అయితే అధ్యక్ష ఎన్నిక తర్వాత కేంద్ర కేబినెట్ లోకి మరొకరికి ఛాన్స్ ఉందని సమాచారం.కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ వంటి నేతల పేర్లు టీబీజేపీ చీఫ్ రేసులో ఉన్నట్టు టాక్ వినిపిస్తోంది. అయితే తాను పార్టీ అధ్యక్ష రేసులో లేనని బండి సంజయ్ ఇప్పటికే పలు మార్లు క్లారిటీ ఇచ్చేశారు. టీబీజేపీ చీఫ్ కు సంబంధించి జాతీయ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని ఈటల రాజేందర్ చెబుతున్నారు. ఇటీవల మూడు ఎమ్మెల్సీ స్థానాలకు పోటీ జరిగితే.. రెండు స్థానాలను బీజేపీ గెలుచుకుని మంచి రాజకీయ బలాన్ని పెంచుకుంటుంది. ఈ నేపథ్యంలోనే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయ జెండా రెపరెపలాడాలని కసరత్తు చేస్తోంది. అయితే కొత్త చీఫ్ ఎవరు అయితారు.. పార్టీలో ఏమైనా మార్పులు చేర్పులు ఉంటాయా.. అనేది కూడా హాట్ టాపిక్ గా మారింది.టీబీజేపీ కొత్త చీఫ్ రేసులో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ పేరుతో పాటు మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు పేరు కూడా షార్ట్ లిస్ట్ అయినట్టు టాక్ వినిపిస్తోంది. మరి టీబీజేపీ చీఫ్ పదవి ఎవరిని వరిస్తుందో చూడాలి.

# రెండు లక్షల రుణమాఫీ చేస్తే హరీష్ రావు రాజీనామా మాట ఈమాయే?

**రామయంపేట,మార్చి26(సూర్యరేఖ)** రెండు లక్షల రుణమాఫీ గనుక కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తే నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని చెప్పిన తన్నీరు హరీష్ రావు రాజీనామా విషయాని మర్చి పోయి ప్రజా ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నాడని ఒక్కసారి గుర్తు తెచ్చుకోవాలని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రం గౌడ్ రామాయంపేటలో అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దళితుడే తెలంగాణ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం దళితులకు మూడెకరాల భూమి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అని తెలంగాణ ప్రజలను నమ్మించి పదేళ్ల అధికారంలో ఉన్న మీరు 20 ఏళ్లకు సరిపడా అప్పులు చేసి పదేళ్లలో అభివృద్ధి చేశాం అంటుంటే మీ అప్పుల లెక్కలు మిత్తిలతో సహా తెలుసుకున్న తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వరంగల్ డిక్లరేషన్ లో మా యువనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలో రెండు లక్షల రుణమాఫీ సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ రైతు భరోసా రైతు కూలీలకు ఇందిరమ్మ భరోసా ఇస్తూ రాష్ట్ర బడ్జెట్లో దాదాపు 20 శాతం వ్యవసాయం మీద ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.దేశంలో ఎక్కడలేని విధంగా కులగణన చేసి బీసీలకు 42 శాతం, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం ఇవన్నీ ప్రభుత్వం ఒక చిత్తశుద్ధితో పనిచేస్తుందని అనడానికి నిదర్శనం అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం సాగునీరు ఉచిత విద్యుత్ కొరకు 62,786 కోట్లు దాదాపుగా 20% బడ్జెట్ వ్యవసాయ సంక్షేమం కోసం సమైక్య రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు తీసుకొచ్చిన వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇప్పటికీ అలాగే అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం



అన్నారు.రైతు భరోసా కోసం ప్రస్తుత బడ్జెట్లో 18 వేల కోట్లు వ్యవసాయ విద్యుత్ డిమాండ్ రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటూ ఉచిత కరెంట్ ఇస్తూ 11,500 కోట్ల సబ్సిడీ భారాన్ని భరిస్తుందని అన్నారు.రైతన్నల కోసం ప్రతిక్షణం పాటుపడే మా ప్రభుత్వంపై హరీష్ రావు అబద్ధపు ఆరోపణలు మానుకోని దేశంలోనే రికార్డ్ స్థాయిలో వరి సాగులో తెలంగాణ రాష్ట్రం ముందుంది. అంటే దానికి కారణం రైతన్నల సంక్షేమానికి మా ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు.రాష్ట్రంలో నిరుపేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ ముందుకు వెళ్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.

# ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన సదస్సు






**మంచిర్యాల,మార్చి26(సూర్యరేఖ)** జాతీయ సేవా పథకం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రోగ్రామ్ అధికారుల మీటింగ్,రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో మహమ్మారి హెచ్ఐవి,ఎయిడ్స్ వ్యాధుల నిర్మూలన,తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వ యువజన,క్రీడల మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జిల్లా కేంద్రంలోని వివేకవర్ధిని డిగ్రీ,పీజీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాకతీయ యూనివర్సిటీ జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ నారాయణ హాజరై వాలంటీర్స్ కు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని నివారణ ఒక్కటే మార్గమని తెలిపారు. హెచ్ఐవి,ఎయిడ్స్ వ్యాధి నివారణ కోసం చేపట్టవలసిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ప్రతిఒక్కరు ముందుకు రావాలని తెలిపారు.ప్రోగ్రామ్ అధికారులకు రానున్న 2025-26 కి గాను యాక్షన్ ప్లాన్ ని,రెగ్యులర్ యాక్టివిటీస్,స్పెషల్ క్యాంపుకి సంబంధించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కన్వీనర్ డా చంద్రమోహన్ గౌడ్ ఉదారి,నిర్మల్ జిల్లా ప్రోగ్రామ్ కన్వీనర్ జీ అర్చన,కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ శ్రీనివాస్,కళాశాల ప్రోగ్రాం అధికారి షరీనా వివిధ కళాశాల ప్రోగ్రాం అధికారులు మోహన్, కుమార్, మల్లేష్, నర్సింగరావు, పాషా రవికుమార్, రాజు, ఓంప్రకాశ్, రాజు వలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన అయిత పరంజ్యోతి



**చేగుంట,మార్చి26(సూర్య రేఖ)**మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో ప్రముఖ సంఘ సేవకులు అయిత పరం జ్యోతి తన పుట్టినరోజు పురస్కరించుకొని చలివేంద్రం ఏర్పాటు చేశారు.బాటసారుల దాహం తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతగానో ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్,సొసైటీ డైరెక్టర్ అయిత రఘురాములు,కాశ బోయిన సుధాకర్,భాగ్యరాజు,జూకంటి రాజు గౌడ్, స్టాలిన్ నర్సింలు,బుర్ర ఆగం,ఎర్ర యాదగిరి,మల్లేష్,కమ్మరి వెంకటేశం, సంద్రగు నర్సింలు,సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన యువ నాయకుడు అంకన్న గారి సాయికుమార్ గౌడ్




**చేగుంట,మార్చి26(సూర్య రేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండలం వడియారం గ్రామానికి చెందిన కుర్ర లక్ష్మి మరణించిన విషయం తెలుసుకొని,దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబనికి అంకన్న గారి సాయికుమార్ గౌడ్ 50 కేజీల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో వెంకట్ గౌడ్,ఎకలవ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు




**చేగుంట,మార్చి26(సూర్య రేఖ)** వ్యవసాయ శాఖ ద్వారా మహిళా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి హరిప్రసాద్ అన్నారు.ఎస్సీ,ఎస్టీ కులాలకు చెందిన మహిళా రైతులకు 50%,ఇతర రైతులకు 40% సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందించడం జరుగుతుందన్నారు. చేగుంట మండలానికి 4 చేతితో నడిచే బ్యాటరీ పంపులు,3 పవర్ స్ప్రేయర్స్,1 రోటవేటర్,1 విత్తనాలు,ఎరువులు వేసే యంత్రం,2 ట్రాక్టర్ లతో నడిచే పరికరాలు,1 ట్రాక్టర్ కేటాయించబడిందన్నారు.కేవలం మహిళా రైతులకు మాత్రమే ఈ అవకాశం వర్తిస్తుందన్నారు.దరఖాస్తు చేసుకోవాలనుకునే రైతులు పట్టా పాస్ బుక్,ఆధార్ కార్డు జిరాక్స్ లను దరఖాస్తు ఫారంతో కలిపి మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఈ నెల 28 లో సమర్పించాలన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ఫ్రీ ఆటో సర్వీస్

## యూనియన్ లీడర్ కట్ట రామ్ కుమార్.









**బెల్లంపల్లి,మార్చి26(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు బెల్లంపల్లి పట్టణ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఎగ్జామ్స్ సెంటర్లలో దించుటకు ఫ్రీగా ఆటోలు ఏర్పాటు చేశారు.నాలుగు రోజుల నుండి ఈ కార్యక్రమం సాగుతుందని మిగతా రెండు రోజులు కూడా ఫ్రీగా ఎగ్జామ్స్ సెంటర్లలోకి దించుటకు ఫ్రీ ఆటో సర్వీస్ ని కొనసాగిస్తున్నాం పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఫ్రీ ఆటో సర్వీస్ ని ఉపయోగించుకోవాలని తెలియజేస్తున్నాం అని బెల్లంపల్లి ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ కట్ట రామ్ కుమార్ తెలిపారు వారు మాట్లాడుతూ..మహాలక్ష్మి పథకం ద్వారా ఆటోడ్రైవర్లకు తీరని అన్యాయం జరిగిన ప్రజాసేవకై ఆటో డ్రైవర్లు ముందుంటున్నారని,ఇది ప్రభుత్వం గమనించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఇప్పటికైనా ఆటో డ్రైవర్లకు ఏదైతే వాగ్దానాలు చేశారో ప్రభుత్వం ఆ వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలని తెలిపారు.

# ఎండకాలం గ్రామాలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి





### వరి పంట పొలాలను సందర్శించిన మెదక్ ఆర్డీవో రమాదేవి..

**నిజాంపేట,మార్చి26(సూర్యరేఖ)**మండల కేంద్రం లోని రైతు బండారి నర్సింలు వరి పొలాన్ని బుధ వారం మెదక్ ఆర్డీవో రమాదేవి సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రస్తుతం ఎండ తీవ్రత వలన భూగర్భ జలమట్టం పడిపోవడం ద్వారా ప్రస్తుత పరిస్థితి ఏర్పడిందని రైతుకు వివరించారు. ఇటువంటి పరిస్థితులలో రైతులు అధైర్య పడకుండా ఉన్న నీటిని వృధా చేయకుండా నీటి యాజమాన్య పద్ధతుల ద్వారా పంటలను కాపాడుకోవాలని సూచించారు. అదేవిధంగా ఈ వేసవి కాలం గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు.అనంతరం తాహసిల్దార్ కార్యాల యంలోని రికార్డులను పరిశీలించి స్లాట్ బుక్ చేసుకున్నటువంటి రైతుల రిజిస్ట్రేషన్,లను త్వరత గతిన పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి,డిప్యూటీ తహసిల్దార్ రమ్యశ్రీ, ఆర్ఐ ప్రీతి,వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, కార్యదర్శి వెంకట నరసింహ రెడ్డి,ఏఈవో శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన రాజీవ్ యువ వికాసం స్కీం తేదీని పొడిగించాలి

### రేషన్ కార్డుతో సంబంధం లేకుండా దరఖాస్తులు తీసుకోవాలి..


### ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్




**బెల్లంపల్లి,మార్చి26 (సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన రాజీవ్ యువ వికాసం స్కీం తేదీని పొడిగించాలని ఎంసి పిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వేంకటేష్,లు అన్నారు. బుధవారం బెల్లంపల్లి,ఏంసిపిఐయు పార్టీ కార్యాలయంలో ఎంసిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వేంకటేష్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం బాగానే ఉంది కానీ,తాహసిల్దార్ ఆఫీసులలో కుల, ఆదాయం,ధ్రువీకరణ పత్రాల సైట్ ప్రాబ్లమ్ వల్ల ప్రజలు, చాలా,ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఈ పథకానికి అర్హులు అయ్యే విధంగా ప్రభుత్వం చూడగలరని,ఇదే అదునుగా తీసుకొని కొంతమంది నాయకులు ప్రజల దగ్గర డబ్బులు లాగాలనే ప్రయత్నాలు చేస్తా ఉన్నారు. ప్రజలు మోసపోకుండా ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. తహసిల్దార్ ఆఫీసులలో క్యాస్ట్,ఇన్కమ్ సర్టిఫికెట్లు కూడా వేగవంతం చేయాలని బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్,స్పందించి ప్రభుత్వానికి తెలియజేయాలని కోరడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేద,మధ్య తరగతి ప్రజలకు వరం





### ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి

**ఉప్పల్,మార్చి 26 (సూర్యరేఖ)** సీఎంఆర్ఎఫ్ పేద,మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు.ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ ఎఫ్ చెక్కులను బుధవారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తోకాట మధు రూ.60 వేలు,దెండి నరసింహారెడ్డి రూ.33 వేలు,ఫాతిమా షబానా రూ.60,వేలు, కిరణ్ రూ.60 వేలు, క్రాంతి కిషోర్ రూ.42 వేలు, సహారా బేగం రూ. 22 వేలు చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, రామంతపూర్ డివిజన్ అధ్యక్షుడు ఎండి రఫీక్, కాంగ్రెస్ యూనియన్ నాయకులు ప్రకాష్ రెడ్డి, రామంతపూర్ డివిజన్ వర్కింగ్ వల్లపు శ్రీకాంత్ యాదవ్,లింగంపల్లి రామకృష్ణ, సందీప్, భాస్కర్, సాగ శ్రీధర్,సతీష్ గౌడ్,మహేష్ యాదవ్, ప్రశాంత్ రెడ్డి,అమర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మహిళ రైతులకు రాయితీ వ్యవసాయ పరికరాలు..

### మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి..




**నిజాంపేట,మార్చి26(సూర్యరేఖ)** మహిళా రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలను ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుతుందని నిజాంపేట మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ మహిళా రైతులకు 50 శాతం ఇతర రైతులకు 40 శాతం రాయితీ పరికరాలను అందజేయడం జరుగుతుందన్నారు.మహిళా రైతులు మాత్రమే వీటికోసం తమ పట్టా పాసుబుక్,కు బ్యాంక్ ఖాతా, ఆధార్ కార్డు,నకల్ దరఖాస్తు ఫారంతో అందజేయాలన్నారు. మండలా నికి మూడు బ్యాటరీ స్పేయర్లు,మూడు పవర్ (పెట్రోల్) స్ప్రేయర్, రోటవేటర్,ఒక కల్టివేటర్,బ్రష్ కట్టర్,మంజూరు అయ్యాయని.ఈనెల 29లోపు దరఖాస్తు చేసుకోవాలని మహిళా రైతులకు సూచించారు.

## శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామీ వారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,మార్చి26 (సూర్యరేఖ)** మీర్పేట్ హెచ్.బీకాలనీ డివిజన్ పరిధిలోని కృష్ణానగర్ కాలనీ శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో బ్రహ్మో త్సవాలలో భాగంగా బుధవారం స్వామీ వారికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి,లతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ వారు ముఖ్య అతిథులను శాలువాతో సత్కరించి స్వామీ వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,జంపాల్ రెడ్డి,మోర మల్లారెడ్డి, చారి,ఉల్లెమ్ బాలరాజు,నగేష్,మురళీచారి,పూస రమేష్, నరేందర్,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 30 న ఆనందోత్సవం సేవ రత్న అవార్డుల పంపిణీ..



**ఉప్పల్,మార్చి 26 (సూర్యరేఖ)** ఉగాది పండుగ పురస్కరించుకొని ఉగాది ఆనందోత్సవం పేరిట రామంతపూర్ ఆనంద్ జ్యోతి పూర్వ విద్యార్థులు వివిధ రంగాల్లో విశేష సేవ అందించిన వారికి సేవ రత్న అవార్డుల ప్రధానోత్సవం మార్చి 30 సాయంత్రం 4 గంటలకు శ్రీనివాసపురం కమిటీ హాల్ నందు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామంతపూర్, హబ్సిగూడ కార్పొరేటర్లు బండారి వెంకట శ్రీవాణి, చేతన హరీష్,కనగిరి సత్యనారాయణ ప్రసాద్, పూర్వ విద్యార్థులు ఎస్ నవీన్ కుమార్,పి.కుమార్ యాదవ్, విజయ్ హాజరై అవార్డు గ్రహీతలకు అవార్డులు ప్రధానోత్సవం చేయనున్నారు.

# బెల్లంపల్లి కల్వరి చర్చిలో మెగా రక్తదాన శిబిరం





ప్రవీణ్-షారోన్ ఫౌండేషన్ల సేవా కార్యక్రమాలను ప్రశంసించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**బెల్లంపల్లి,మార్చి26 (సూర్యరేఖ)** ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ఆశావహంగా నిలిచేది రక్తదానం అని,ప్రవీణ్-షారోన్ ఫౌండేషన్లు అనేక సేవా కార్యక్రమాలతో ప్రజలకు మేలు చేస్తూనే ఈ ఏడాది కూడామెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రశంసించారు. బుధవారం బెల్లంపల్లి పట్టణం లోని కల్వరి మినిస్ట్రీస్ చర్చిలో ప్రవీణ్-షారోన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించబడింది.ఈ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రారంభించి,ఫౌండేషన్ సేవలను అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వేసవి కాలంలో రక్తం దొరకక తలసీమియా,సికిల్ సెల్ రోగులతో పాటు అనేక మంది ప్రాణాపాయ స్థితిలో ఉంటారని తెలిపారు. అలాంటి వేళలో ప్రవీణ్-షారోన్ ఫౌండేషన్లు రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. 2016 నుంచి అనేకసార్లు రక్తదాన శిబిరాలు నిర్వహించిన ప్రవీణ్-షారోన్ ఫౌండేషన్లు, బెల్లంపల్లి ప్రాంతంలో రక్తహీనతతో బాధపడుతున్న తలసీమియా,సికిల్ సెల్ రోగులకు ప్రాణదాతలుగా నిలిచారని కలెక్టర్ తెలిపారు. రానున్న రోజుల్లో బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.దీనికి అందరూ సహకరించాలని కోరారు.ఆసుపత్రి నిత్య అన్నదానం ఏర్పాటు చేస్తున్నామని పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ప్రవీణ్-షారోన్ ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో హాస్పిటల్ ఏర్పాటు చేస్తామని ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సిస్టర్ షారోన్ తెలిపారు. అంతేకాకుండా పేదల ఆకలి తీర్చేందుకు నిత్య అన్నదాన కార్యక్రమం కూడా ప్రారంభిస్తామన్నారు.గత 20 సంవత్సరాలుగా నిరుపేదలకు వైద్య శిబిరాలు,నిత్య అన్నదానం, విద్యార్థులకు అవసరమైన వస్తువుల పంపిణీ,బ్లడ్ క్యాంపులు నిర్వహిస్తూ వచ్చామని తెలిపారు. ఇప్పటివరకు వందలాది యూనిట్ల రక్తాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి అందజేశామని వివరించారు.బుధవారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో 83 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీవో పి. హరికృష్ణ,ఏసీపీ ఏ.రవి కుమార్,మాజీ జెడ్పీటీసీ కార్కూరి రాంచందర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ మధుసూదన్ రెడ్డి,కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముత్తినేని రవికుమార్,రెడ్ క్రాస్ సభ్యులు కాసర్ల శ్రీనివాస్,కాసర్ల రంజిత్ పెద్ద సంఖ్యలో రక్తదాతలు పాల్గొన్నారు.



# చిల్కానగర్ శివాలయం పునర్నిర్మాణంలో తమ పూర్తి సహకారం ఉంటది





ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

**ఉప్పల్,మార్చి 26(సూర్యరేఖ)** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ లోని శివాలయం పునర్నిర్మాణ మహోత్సవంలో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ చిల్కానగర్ శివాలయం పునర్నిర్మాణంలో తన భాగ్యస్వామ్యం పూర్తిస్థాయిగా ఉంటదని ఆలయ నిర్మాణం పూర్తయ్యే వరకు తన పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. అనంతరం శివాలయం కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ మాట్లాడుతూ. ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్లోని శివాలయం పునర్నిర్మాణ కార్యక్రమానికి మొదటి స్లాబ్ కి కావలసిన పూర్తి కాంక్రీట్ ఆర్ఎంసిని సొంత నిధులతో పనులు చేయించడం జరుగుతుందన్నారు.అదేవిధంగా కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ మొదటి స్లాబ్ కి కావలసిన పూర్తి స్టీల్ మొత్తాన్ని తమ సొంత నిధులతో సమకూరుస్తున్నారు తెలిపారు కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## నో హెల్మెట్ నో ఎంట్రీ కార్యక్రమం ప్రారంభం..




**రామయంపేట,మార్చి 26 (సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సూచనల మేరకు "నో హెల్మెట్ నో ఎంట్రీ పై ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మెదక్ ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ... రామాయంపేట మండల వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో నో హెల్మెట్ నో ఎంట్రీ అనే కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు.తన కుటుంబంలో భార్యాపిల్లలను దృష్టిలో పెట్టుకొని వాహనాలపై వెళ్లేవారు ఇంటి నుండి బయలుదేరే ముందు తప్పకుండా విధిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడిపి తన కుటుంబానికి అన్యాయం చేయకుండా జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు.చిన్న చిన్న రోడ్డు ప్రమాదాలు జరిగి గాయాల పాలు కాకుండా తమ ప్రాణాలను కాపాడుకోవడం కోసం ప్రభుత్వ కార్యాలయాలకు సమస్యల కోసం దరఖాస్తులు ఇవ్వడానికి,ఎవరు వచ్చినా తప్పకుండా ద్విచక్ర వాహనాలపై వచ్చే ప్రజలు తప్పకుండా హెల్మెట్ ధరించి రావాలని సూచించారు.లేనియెడల ప్రభుత్వ కార్యాలయాలకు దరఖాస్తుదారులను లోనికి అనుమతించబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రజనీకుమారి, మండల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లాపూర్ మసీదులకు ఇఫ్తార్ విందు ప్రభుత్వ చెక్కులను పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మల్లాపూర్,మార్చి 26(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మసీదులకు ఇఫ్తార్ విందు కొరకు ప్రభుత్వం నుండి వచ్చిన చెక్కులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి పంపిణీ చేశారు.మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఆరు మసీదులకు రంజాన్ సందర్భంగా ప్రభుత్వం తరపు నుండి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయుట కొరకు విడుదల చేసిన రెండు లక్షల రూపాయలను ముస్లిం పెద్దల సమక్షంలో సమానంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎండి బాషిత్ ఖాన్,ఎండి అల్తాఫ్,ఎండి మునీర్,ఎండి అక్బర్,ఉస్మాన్ ఈగని మసీద్ అధ్యక్షులు ఎండి జాకీర్ అలీ,మసీద్ ఈ జమాల్ అధ్యక్షులు ఎండి నయీమ్,జమా మసీద్ అధ్యక్షులు ఎండి హబీబ్ ఖాన్,జనరల్ సెక్రెటరీ ఎండి హఫీజ్,జమా మసీద్ ఈ అష్రఫ్ అధ్యక్షులు ఎండి హుస్సేన్,జనరల్ సెక్రెటరీ ఎండి ఖాసిం, మహమ్మదీయ మసీద్ అధ్యక్షులు ఎండి అక్బర్, ఈద్గా మసీద్ అధ్యక్షులు ఉమర్,ఇతర ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా ఆలేటి రమేష్ కుమారుడు నిహాన్స్ జన్మదిన వేడుకలు..

హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**ఉప్పల్,మార్చి26 (సూర్యరేఖ)** ఉప్పల్ ఎమ్మెల్యే తన వ్యక్తిగత సహాయకుడు ( పీఏ) ఆలేటి రమేశ్ కుమారుడు చిరంజీవి నిహన్ష్ జన్మదిన వేడుకలు బుధవారం మల్లాపూర్ లోని స్వాగత్ కన్వెన్షన్ లో ఘనంగా జరిగాయి. మొదటి జన్మదిన వేడుకలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై కేక్ కట్ చేయించి చిరంజీవి నిహాన్స్ ను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు బీఆర్ఎస్ నాయకులు, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఈనెల 28న మున్సిపల్ కార్యాలయంలో తైబజార్ వేలం పాట..



**రామయంపేట,మార్చి26 (సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపాలిటీలో ఈనెల 28 తేదీ మధ్యాహ్నం 12 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో 2025-26 సంవత్సరం గాను తైబజార్ వేలం పాట నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ ఎం.దేవేందర్ తెలిపారు. కావున మున్సిపాలిటీ పరిధిలో పాల్గొనదలచిన తై బజార్ నిర్వాహకులు ధారావతు చెల్లించి ఈ తై బజార్ వేలంలో పాల్గొనవచ్చని మున్సిపల్ కమిషనర్ ఎం.దేవేందర్ తెలిపారు.ఈ అవకాశాన్ని మున్సిపాలిటీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అయన సూచించారు.అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్ను చెల్లించవలసిన ఇంటి యాజమానులు ఇంటిపన్ను పైన వేసినటువంటి వడ్డీ పైన 90% రాయితీ కలదు.కావున ఇట్టి ఇంటి పన్నులు చెల్లించి ఇట్టి అవకాశాన్ని మున్సిపాలిటీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అయన సూచించారు.

సూర్య



# రాజీవ్ యువ వికాస్ ఆన్ లైన్ ప్రక్రియ తనిఖీ చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్







**రామాయంపేట,మార్చి26 (సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలోని సిద్దిపేట చౌరస్తాలోని మీసేవా కేంద్రాన్ని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మండల తహసిల్దార్ రజనీకుమారితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.రామాయంపేట మండలంలో రాజీవ్ యువ వికాస పథకం క్రింద ఆన్‌లైన్ లో యువకులకు నాలుగు లక్షల వరకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రుణాల దరఖాస్తుల కోసం,కులం,ఆదాయ ధ్రువపత్రాల ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అర్హులైన యువకులు ఈ పథకం కింద ఈనెల 20 నుండి ప్రారంభమైన దరఖాస్తుల ప్రక్రియ వచ్చేనెల 5వ తేదీ వరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు.అయన వెంట మండల తహసిల్దార్ రజనీకుమారి మీసేవ నిర్వాహకులు స్వామి తదితరులు ఉన్నారు.

# మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి





## ఏరియా సేవా అధ్యక్షురాలు స్వరూపరాణి దేవేందర్

**మందమర్రి,మార్చి 26 (సూర్యరేఖ)** సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృత్తి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి తమ కుటుంబాలను ముందుకు తీసుకెళ్లాలని ఏరియా సేవ అధ్యక్షురాలు జి.స్వరూపరాణి దేవేందర్ అన్నారు.పట్టణంలోని సింగరేణి హైస్కూల్ ఆవరణలోని సేవ కేంద్రాన్ని బుదవారం ఆమె సందర్శించారు.సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టైలరింగ్,బ్యూటిషియన్,మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్ సెంటర్,లను సందర్శిం చారు. అలాగే కంప్యూటర్ డిసిఏ కోర్స్ శిక్షణ ముగించుకున్న వారికి ఈ సందర్బంగా పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆమే మాట్లాడుతూ. సింగరేణి యాజమాన్యం సింగరేణి సేవా సమితి ద్వారా మహిళలకు, యువతీ,యువకులకు ఎన్నో శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం ఏరియాలో మహిళలకు, యువతులకు టైలరింగ్,ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం,బ్యూటిషన్, కంప్యూటర్ కోర్స్,లు ప్రారంభించడం జరిగిందన్నారు. వృత్తి శిక్షణ కోర్సులు నేర్చుకుంటున్న మహిళలు వారి కాళ్ల మీద వారు నిలబడి ఎంతో కొంత సంపాదించుకొని వారి కుటుంబాలకు అండగా నిలబడాలని ఆమె ఆకాంక్షించారు.సేవా సమితి మహిళలు తయారు చేసిన వస్తువులు విక్రయిం చేందుకు హైదరాబాదులోని శిల్పారామంలో ప్రతి సంవత్సరం జరుగు ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ నాంపల్లిలో స్టాల్స్ నిర్వహిస్తున్నారని,మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మహిళలు వృత్తిపరంగా వ్యక్తిగతంగా అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ సభ్యులు కవిత,మనీ, శిక్షకురాలు, అభ్యర్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులు 24 గంటలు పనిచేయాలి



**రామాయంపేట,మార్చి 26 (సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మెదక్ ఆర్డీవో రమాదేవి బుధవారం మండల సిబ్బందితో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పాఠశాల విద్యార్థులకు కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకున్న వారికి ఎప్పటికప్పు డు అందించాలని తెలిపారు.అదేవిధంగా మండల వ్యాప్తంగా కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల వివరాలు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి కళ్యాణలక్ష్మి దరఖాస్తులు ఎలాంటివి పెండింగ్‌లో ఉండకుండా చూడాలని పేర్కొన్నారు. ఈ కళ్యాణ లక్ష్మి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు మధ్యవర్తులను దళారులు నమ్మి ప్రజలు మోసపోకుండా నేరుగా తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకొని కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న లబ్ధిని పొందాలని తెలిపారు.అదేవిధంగా ధరణికి సంబంధించిన సమస్యలను ఏవైనా ఉంటే వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ మరణ దృవపత్రాల జారీలో ఎలాంటి జాప్యం చేయకుం డా పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో వస్తు న్నటువంటి దరఖా స్తులను ఎప్పటికప్పుడు పరిష్క రించాలని తెలిపారు ప్రజల సమస్యల పరిష్కారం దిశగానే మండల సిబ్బంది అధికారులు 24 గంటలు పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో మండల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఆర్టీవో రమాదేవి..




**రామాయంపేట,మార్చి 26 (సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే దరఖాస్తుదారులకు త్రాగునీటి సౌకర్యార్థం చలివేంద్రాన్ని బుధవారం ఆర్డీవో రమాదేవి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...వేసవికాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలు ఏదైనా పని నిమిత్తం కార్యాలయానికి వస్తే త్రాగునీరు సద్వినియోగం చేసుకోని దాహార్తిని తీర్చుకోవచ్చని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రజనీకుమారి,ఆర్ఐలు గౌస్ మోయి నుద్దీన్,గోపి మండల సిబ్బంది వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర యూత్ నాయకులు రేగళ్ళ సతీష్ రెడ్డి




**ఉప్పల్,మార్చి 26 (సూర్యరేఖ)** ఆలేటి సంధ్య,రమేష్ (ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిఏ) దంపతుల కుమారుడు నిహాన్ష్ మొదటి పుట్టినరోజు వేడుకలు బుధవారం స్వాగత్ కన్వెన్షన్ మల్లాపూర్‌లో ఘనంగా జరిగాయి.ఈ వేడుకలో తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు రేగళ్ల సతీష్ రెడ్డి,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నంగునూరి మహేష్,మాజీ వార్డు మెంబర్ కొప్పుల కుమార్ తదితరులు పాల్గొని బాబు ను ఆశీర్వదించారు.

## ఉత్పత్తి ఉత్పాదకతతో పాటు రక్షణ చర్యలను పటిష్ట పరచాలి

**జిఎం సేఫ్టీ చింతల శ్రీనివాస్**






**మందమర్రి,మార్చి26(సూర్య రేఖ)** బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకతతో పాటు రక్షణ చర్యలను పటిష్ట పరచాలని జిఎం సేఫ్టీ చింతల శ్రీనివాస్ అన్నారు.బుధవారం మందమర్రి ఏరియాలోని కేకే ఓసి గనిని జిఎం సేఫ్టీ చింతల శ్రీనివాస్ సందర్శించి అక్కడి పనితీరును,రక్షణ చర్యలను పరిశీలించారు.అనంతరం మందమర్రి జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ అధ్యక్షతన నిర్వహించిన సేఫ్టీ రివ్యూ మీటింగ్ లో ఎలక్ట్రికల్ /మెకానికల్/డిపార్ట్మెంట్, గనులకు సంబంధించి తీసుకోవలసిన రక్షణ చర్యలపై,ఏరియాకి సంబంధించిన అన్ని డిపార్ట్మెంట్ల సేఫ్టీ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిఎం సేఫ్టీ చింతల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ..ఎల్లప్పుడు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించడానికి ప్రతి ఒక్కరు సమిష్టి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజినల్ సేఫ్టీ జిఎం రఘు కుమార్,కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు,ఎస్ఓ టు జిఎం విజయ ప్రసాద్,రక్షణ అధికారి రవీందర్,అన్ని గనుల రక్షణ అధికారులు,అన్ని గనుల డిపార్ట్మెంట్ ల ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం






మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు

**మణికొండ,మార్చి26(సూర్యరేఖ)** మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు భారత రాష్ట్ర సమితి కృషి చేయడం జరుగుతుందని ఆ పార్టీ నాయకులు కుంభగళ్ల ధనరాజ్ గుట్టమీద నరేందర్లు అన్నారు.మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు గుడ్ మార్నింగ్ మణికొండ పేరుతో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి సమస్యలను పరిష్కరిస్తున్నామని వారు వివరించారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడలోని అంజలి గార్డెన్ కెఎన్ఆర్ హిల్స్ డైమండ్ హిల్స్ ప్రాంతాల్లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు.ఈ మేరకు స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు.అందులో భాగంగా రంగారెడ్డి జిల్లాలో ప్రఖ్యాతిగాంచిన బుల్కాపూర్ నాలా ఖాజాగూడ నుండి మణికొండ మట్టిచెట్టు మీదుగా పంచవటి కాలనీ దాటుకొని షేక్పేట్ నాల ద్వారా హుస్సేన్ సాగర్ లో కలసి పోయేది,ఆ మంచి నీటి నాలా కాస్త డ్రైనేజీ కాలువగా మారి ఇరువైపులా ఉన్న బఫర్ జోన్ ఫెన్సింగ్ లను సైతం తప్పించి స్థలంను కబ్జా చేసి అంతస్థుల మీద అంతస్తుల ఇండ్లు కట్టుకొని దర్జాగా ఉంటుండగా అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం విడ్డూరంగా ఉందన్నారు. డైమండ్ హిల్స్ కు వెళ్ళే రహదారిలో ఉన్న స్తంభం పూర్తిగా వంగిన విషయం గమనించడం జరిగింది,ఈ విషయమై అధికారులు కలుగ చేసుకొని వెంటనే స్తంభాన్ని సరిచేయాలని,లేని యెడల రాబోయే కాలంలో పెను ప్రమాదం సంభవించే ఆస్కారం ఉందన్నారు.ఎప్పుడో వేసిన కాలనీ లే అవుట్ ల ప్రకారం రహదారులు లేనే లేవని,రహదారులు కాస్త కనుమరుగై చిన్న పాటి రహదారులుగా మారి వాహనాలు వెళ్ళడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున రోడ్డు వెడల్పు చేయడం లేదా వన్ వే ట్రాఫిక్ పాటించాలని కోరుతూ ప్రస్తుతానికి స్పీడ్ బ్రేకర్లు వేయాలని స్థానిక ప్రజలు తెలియజేశారు. రాత్రి కాగానే వీధి దీపాలు వెలుగడం లేదని పర్యవసానంగా చీకటిలో ఉంటున్నామని స్థానికులు చెబుతున్నారన్నారు. ఇరుకు సందుల్లో చెత్తను పోగు చేయడమేకాని ఆ చెత్తను వెను వెంటనే తీసే నాథుడు కరువైనాడని, కుప్ప తొట్టిలా వీధులుంటున్నాయని వాపోతున్నారన్నారు. త్రాగడానికి మంచినీరు వేళా పాళా లేకుండా సరఫరా చేస్తున్నారనీ నిర్ణీత సమయంలో సరఫరా చేసి నీటి ఎద్దడి రాకుండా చూడాలన్నారు.ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంగం శ్రీకాంత్, గోరుకంటి విఠల్,బండమీద మల్లేష్,దిలీప్,కిరణ్ యాలాల,కందాడ ప్రవీణ్,సుమనళిని,బొడ్డు శ్రీధర్, బాలాజి, తిరుపతి, చందు, రాజేంద్రప్రసాద్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సర్వేనెంబర్ 170,పి.పి,లో అనుకూలమైన చోట 5, ఎ,ల స్థలం కేటాయించాలి

సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక



**బెల్లంపల్లి,మార్చి26 (సూర్యరేఖ)** సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ. బెల్లంపల్లి మున్సిపాలిటీ చెత్త తరలింపు డంపింగ్ యార్డ్ సంబంధించిన సమస్య ఎప్పుడు వివాదంగానే మారుతుంది.డంపింగ్ యార్డ్ నిర్వహణ విషయంలో తగు చర్యలు తీసుకోవడంలో మున్సిపల్ అధికారులు, పాలకవర్గం విఫలమయ్యింది. రెండవవాడు కన్నాల వసల్ బస్తీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ వద్ద ఉన్నప్పుడు వ్యర్థాలు తగలబెట్టడంతో పరిసర ప్రాంతాల బస్తీలకు,పోగ దట్టంగా వ్యాపించి ప్రజల్ని ఉక్కిరిబిక్కిరి చేసింది. తీవ్రమైన వ్యతిరేకత పెల్లుబికింది.65 బస్తీ వద్ద డంపింగ్ యార్డ్ విషయంలో ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఇప్పుడు ఏకంగా బెల్లంపల్లి పట్టణం నడిబొడ్డున పాత మున్సిపల్ కార్యాలయ ఆవరణలో 34 వార్డ్లకు సంబంధించిన వ్యర్థాలను తీసుకొచ్చి డంప్ చేస్తున్నారు.ఇది తీవ్రమైన దుర్గంధం వ్యాపించడమే కాకుండా ఈగలు దోమలు విపరీతంగా పెరిగిపోయాయి.బూడిదిగడ్డ బస్తీ ప్రజలకు మురుగు వాసనతో పాటు విపరీతమైన దోమలు ఈగలు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. పోచమ్మ గడ్డ ఐటీడీఏ ఉద్యానవనం, హిందూ, క్రిస్టియన్,స్మశాన వాటిక, గ్రామీణ ప్రధాన రహదారి పక్కన వేస్తుండడంతో తీవ్రమైన దుర్గంధ పూరితమైన వాసనతో ముక్కు పుటాలు అధిరి పోయే వాసనతో వేలాదిమంది బెల్లంపల్లికి వచ్చి పోయే ప్రజలు తీవ్రమైన అసౌకర్యానికి గురి అవుతున్నారు. సింగరేణి లీజు భూములన్ని ప్రభుత్వానికి అప్పగించింది.కబ్జాలకు అన్యక్రాంతానికి గురవుతున్నాయి.మున్సిపాలిటీకి డంప్ యాడుకు భూమి కేటాయించటం మాత్రం ఏ ప్రభుత్వ అధికారికి సాధ్యం కావడం లేదు.ఇదేం మాయో ఏం మర్మమో అర్థం కావడం లేదు. వ్యర్థాల వల్ల దోమలు ఈగలు తయారయ్యి మలేరియా దేంగి లాంటి వ్యాధులు సంక్రమిస్తాయి అంటూనే ఈగలకు దోమలకు నెలవైన పెంట కుప్పలను వూరి మధ్యలో ఎలా వేస్తారు.సుడిగాలి పర్యటనలు చేస్తూ నియోజకవర్గమంతా తిరుగుతున్న ఎమ్మెల్యేకి ఇవేమీ కనిపించడం లేదా? నాకైతే ఎటువంటి వాసన రావడం లేదు నన్ను ఏ దోమ కుట్టడం లేదు అనే నిర్లక్ష్యమా ఇప్పటికైనా తక్షణమే పాత మున్సిపల్ కార్యాలయంలోని డంపియాడ్ ఎత్తివేయాలి. పోచమ్మ గడ్డ రూరల్ మెయిన్ రోడ్డు పక్కన చెత్త డంప్ చేయడాన్ని వెంటనే మానుకోవాలి, 34 వార్డుల్లో చెత్త నిర్వహణ మురుగు కాలువల నిర్వహణ, దోమల నివారణకు వెంటనే పాగింగ్ యంత్రాల ద్వారా చర్యలు చేపట్టాలి. భగీరథ పైప్ లైన్లు పూర్తయినప్పటికీ ఇప్పటికీ కొన్ని వార్డుల్లో మంచినీటి సౌకర్యం కల్పించలేదు. వెంటనే చర్యలు తీసుకొని పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.లేని పక్షంలో 34 వార్డుల ప్రజలతో చేపట్టే ఆందోళన కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమిషన ర్,ఆర్డీవో,తాహసిల్దార్లే బాధ్యత వహించాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టి.మణిరామ్ సింగ్,టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఎండి చాంద్ పాషా,ఏ ఐఎఫ్ టియు రాష్ట్ర నాయకులు ఎం.పోషమల్లు,టి ఎస్ యుఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజన్న, ప్రజాస్వా మ్య హక్కుల పరిరక్షణ సంస్థ ఓపిడిఆర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

## మంచి స్పర్శ' 'చెడు స్పర్శ' ల వ్యత్యాసాన్ని వివరిస్తూ అవగాహన..



**మందమర్రి,మార్చి26(సూర్యరేఖ)** లైంగిక వేధింపుల నుండి ఎలా రక్షించుకోవాలో తెలుసుకునేందుకు 'మంచి స్పర్శ' 'చెడు స్పర్శ' ల మధ్య వ్యత్యాసం గురించి నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థినిలకు షీ టీం సభ్యులు ఆత్మస్థైర్యం కల్పించారు.బుధవారం మందమర్రి పట్టణంలోని శివాని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో షీ టీం సభ్యులు మాట్లాడుతూ...రక్షణ కోసమే షీటీంలు పని చేస్తున్నాయని,వీటిని మహిళలు,విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని,ఆకతాయిల ఆట కట్టించి మహిళలకు రక్షణ కల్పించడమే షిటీం కర్తవ్యమని అన్నారు.మహిళలు ఏదైనా సమస్య వస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని,వచ్చిన ఫిర్యాదుపై తక్షణమే షీటీం పోలీసులు స్పందించి సంబంధిత విభాగాలకు సమాచారం అందజేయడం జరుగుతుందని,తద్వారా ఫిర్యాదు చేసిన మహిళలకు షీటీం బృందాలు సహాయం చేస్తాయని తెలిపారు.ఆకతాయిలు,ఇతరులు నుండి వేధింపులకు గురవుతున్న మహిళలు 6303923700 నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలనీ సూచించారు.అలాగే అత్యవసర సమయంలో డయల్ 100కి ఫిర్యాదు చేయాలన్నారు.ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో షీటీం సభ్యులు,మహిళా కానిస్టేబుల్ జ్యోతి,శ్రీలత,పాఠశాల ప్రిన్సిపల్ అయిందాల రవీందర్, ఉపాధ్యాయులు, కళాభారతి, ప్రియాంక, మహేశ్వరి,మల్లేశం,విద్యార్దినిలు,తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న బిఆర్ఎస్ నేత సాయి జన్ శేఖర్



**నాచారం,మార్చి26(సూర్య రేఖ)** నాచారం రాఘవేంద్రనగర్ లోని అల్ ఎక్స మసీదులో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సాయి జెన్ శేఖర్ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సాయి జెన్ శేఖర్ మాట్లాడుతూ..రంజాన్ పర్వదినాన్ని అంగరంగ వైభవంగా జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మజీద్ మత పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## పెద్దిరాజు పెద్దమ్మ వార్షికోత్సవంలో పాల్గొన్న బండారి గంగాధర్





**శివంపేట,మార్చి26(సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట మండలం లోని అల్లీపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ పెద్దిరాజు పెద్దమ్మ మొదటి వార్షికోత్సవంను ఘనంగా నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా మూడవరోజు అమ్మవారిని ప్రముఖ సంఘ సేవకులు,బీసీ నాయకులు,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి గంగాధర్ దర్శించుకునీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లి ఆశీస్సులు తమపై,గ్రామ ప్రజలపై ఉండాలని అమ్మవారినీ దర్శించుకోవడం జరిగిందని ఆయన వివరించారు.పెద్దమ్మ తల్లి అన్నదాన కార్యక్రమానికి తన వంతు సహాయంగా 100 కిలోల బియ్యాన్ని ఆయన అందజేశారు.అనంతరం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు,సభ్యులు వచ్చిన ముఖ్య అతిథులకు గౌరవంగా శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో శివంపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్,నవపేట్ అశోక్, చెన్నాపూర్ రాజిరెడ్డి,రాజేందర్ నాయక్,జరుపుల పాండ్యా నాయక్, అల్లిపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్నె శ్రీనివాస్ ముదిరాజ్, ఆంజనేయులు గౌడ్,వెంకటేష్,బండారి ముత్యాలు,బండారి శ్రీనివాస్, బిజిఆర్ యువ కిరీటం బండారి సాయి కిరణ్,గాండ్ల దాసు,పెద్దపులి వినయ్,పిల్లి మణికంఠ,అల్లిపూర్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


## రోడ్డు ప్రమాదంలో మరణించిన సీఆర్పీ కుటుంబానికి ఆర్థిక సహాయం

నర్సాపూర్ మండల ఉపాధ్యాయుల సంఘం



**చేగుంట,మార్చి26(సూర్యరేఖ)** చేగుంట మండలంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సిఆర్పీ ఎర్ర శ్రీనివాస్ సతీమణి లక్ష్మికి నర్సాపూర్ మండల ఉపాధ్యాయులు అండగా నిలిచారు.ఈ మేరకు సేకరించిన రూ.1,01,500 ను ఎస్.బి.ఐ బ్యాంక్ లో ఫిక్స్ డ్ డిపాజిట్ బాండ్ ను జిల్లా విద్యాధికారి రాధ కిషన్ చేతుల మీదుగా చేగుంట మండల వనరుల కేంద్రంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మండల విద్యాధికారి తారాసింగ్,ఉపాధ్యాయులు సామ్య,సంతోష్ కుమార్, భీమ్లు, అశోక్, ఆపరేటర్లు రూప, బాలాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్





**రాజేంద్రనగర్,మార్చి 26** కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామిని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డి.ప్రకాష్ గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.కుటుంబ సమేతంగా వేకువ జామున సంప్రదాయ ముస్తులు ధరించి శ్రీవారిని దర్శించుకుని శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొనిదిమొక్కులు చెల్లిందుతున్నారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ రంగనాయక మండపంలో ఎమ్మెల్యే డి.ప్రకాష్ గౌడ్ కుటుంబ సభ్యులకు పండితులు వేద ఆశీర్వచనం చేశారు.ఆ తరువాత వారికి ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...స్వామి వారిని దర్శించుకొని మొక్కు తీర్చుకున్నాడున్నారు. శ్రీకారిని దర్శించుకోవడం ఎంతో భాగ్యంగా భావిస్తున్నానని అన్నారు.నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆ ఏడుకొండల స్వామిని కోరుకున్నామని వెల్లడించారు.తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న వారిలో కుటుంబ సభ్యులు,అత్తాపూర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు అమరేందర్ కుటుంబ సభ్యులు, ఇతరులు ఉన్నారు

# నవోదయ ఫలితాల్లో మెరిసిన యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు

**నవోదయ విద్యాలయ ఫలితాల్లో 14 మందికి సీట్లు**
**ప్రపంచంలో శక్తివంతమైనది కేవలం విద్య ఒక్కటే**
**చిన్నపిల్లలు ఇష్టంగా చదవడం అలవాటు చేసుకోవాలి**
**గ్రామీణ విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే తమ లక్ష్యం**
**ఇబ్రహీంపట్నం యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఎ బాలరాజ్**
**యూనివర్సల్ కోచింగ్ సెంటర్ కు వెల్లువెత్తుతున్న అభినందనలు**



**ఇబ్రహీంపట్నం,మార్చి26(సూర్య రేఖ) :** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నవోదయ విద్యాలయ ఫలితాల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రం లోని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.నవోదయ విద్యాలయ విడుదల చేసిన ఫలితాల్లో యూనివర్సల్ కోచింగ్ సెంటర్ లో కోచింగ్ పొందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చాటుకున్నారని,యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఎ బాల్ రాజ్ తెలిపారు.మొత్తం యూనివర్సల్ కోచింగ్ సెంటర్ నుంచి 14 మంది విద్యార్థులు నవోదయ విద్యాలయాల ఉచిత విద్యకు ఎంపికయ్యారని తెలిపారు. యూనివర్సల్ కోచింగ్ సెంటర్ లో కోచింగ్ పొందిన ఎం.అక్షర, మైతిలి, శ్రీలక్ష్మిప్రియ, లాస్య, తేజశ్రీ,యష్విత, సాయిప్రణవి,కె.అక్షర,రోహన్ కుమార్, శ్రీకర్, సాయిచరణ్,అశ్విన్,అనిరుద్, కుషాల్ కుమార్ లు ఉత్తమ ప్రతిభ కనబరిచి సీట్లు సాధించారు. నవోదయ విద్యాలయ ఫలితాల విడుదల అనంతరం బుధవారం ఇబ్రహీంపట్నం యూని వర్సల్ కోచింగ్ సెంటర్లో సీట్లు సాధించిన విద్యార్థులను డైరెక్టర్ ఎ బాలరాజ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు.వీరంతా కార్పొరేట్ కోచింగ్ సెంటర్ విద్యార్థులతో పోటీపడి మరి సీట్లు సాధించారని,యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బాలరాజ్ పేర్కొన్నారు. అధ్యాప కులు అందించిన బోధనే తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులకు మెరుగైన ఫలితాల ను తెచ్చిపెట్టిందని చెప్పారు.తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రతిభ కనబడటం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు.అంకిత భావం కలిగిన ఉపాధ్యాయులతో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే లక్ష్యంగా తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ పనిచేస్తుందని చెప్పారు.విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన చేస్తూ అన్ని విధాలుగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తును అందించాలనే ఉద్దేశంతో విద్యాబోధన చేస్తున్నట్లు వివరించారు.కార్పొరేట్ కోచింగ్ సెంటర్లకు ధీటుగా నాణ్యమైన విద్యను తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ నుంచి అందిస్తున్నామని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల బంగారు భవిష్యత్తును చక్కదిద్దాలనే లక్ష్యంతో తక్కువ ఫీజులతో విద్యను అందిస్తున్నామని చెప్పారు.ఇబ్రహీంపట్నంలో గత 6 సంవత్సరాల నుండి తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ అద్భుత రీతిలో విద్యార్థులను విజయకేతనం వైపు నడిపిస్తున్నామని తెలిపారు. మారుమూల ప్రాంతాల విద్యార్థులకు ఒక చక్కటి భవిష్యత్తును అందించాలనే లక్ష్యంతో తక్కువ ఫీజుతో నవోదయ కోచింగ్ను ఇస్తున్నట్లు వివరించారు.ప్రతి సంవత్సరం అత్యధిక సీట్లతో తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ ముందంజలో దూసుకెళ్తుందన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమని ఇష్టంగా చదవడం అలవాటు చేసుకోవాలన్నారు.చిన్నపిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసే విధంగా విద్యాభోధన కొనసాగుతుందని ఆయన వివరించారు. విద్యార్థులు మరింతగా కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం నవోదయ విద్యాలయ ఫలితాల్లో సీట్లు సాధించిన 14 మంది విద్యార్థులను ఆయన అభినందించారు.ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా పేద విద్యార్థులను అన్ని విధాలా తీర్చిదిద్దుతున్నట్లు డైరెక్టర్ ఎ.బాలరాజ్ తెలిపారు.సీట్లు సాధించిన చిన్నపిల్లల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బాలరాజ్, ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఈ సంవత్సరం నవోదయ,సైనిక్ తరగతులు జూన్ మొదటి వారం నుండి ప్రారంభవుతాయని తెలిపారు.వివరాలకు 6302224279,8885481117 సంప్రదించాలని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బాలరాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధనంజయ్, విష్ణు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి మున్సిపాలిటీ తైబజార్ వేలం రూ.26 లక్షలు



**కామారెడ్డి,మార్చి26(సూర్యరేఖ)** కామారెడ్డి పురపాలక సంఘం పరిధిలో 2025,2026 సంవత్సరంనకు సంబంధించిన తైబజార్,మేకలు,గొర్రెల సంత నిర్వాహణ వేలం పాట బుధవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు.తైబజార్ వేలంపాటలో పాల్గొన్న ఇద్దరిలో అజ్మత్ అలీ తండ్రి చాంద్ పాషా గత సంవత్సరం కంటే 10% ఎక్కువ రూపాయలు ఉంటే రూ.26 లక్షలకు పాట పాడి తైబజార్ గెలుచుకున్నారు.అలాగే మేకలు,గొర్రెల సంత వేలంపాట పాల్గొన్న ఇద్దరిలో అబ్దుల్ రహుల్ తండ్రి తైబజార్ గెలుచుకున్నారు.ఈ వేలంపాటలో మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి నేతృత్వంలో జరిగింది.

## కీచక తండ్రిపై పోక్సో కేసు నమోదు

**అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచిన మందమర్రి పోలీసులు**




**మందమర్రి,మార్చి26(సూర్యరేఖ)** కన్న ప్రేమను మర్చిపోయి కూతురు పట్ల కర్కశంగా ప్రవర్తించాడు ఓ మానవత్వం లేని తండ్రి.కన్న కూతురికి రక్షణగా ఉండాల్సిన అతడే దారి తప్పాడు.భార్యపై అనుమానంతో కూతురు తనకు పుట్టలేదని బాలికపై దారుణానికి ఒడిగట్టాడు ఓ కీచక తండ్రి.ఏ తండ్రి చేయకూడని పని చేసి కటకటాల పాలై ఊచలు లెక్కపెడుతున్నాడు.వివరాల్లోకి వెళితే మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని యాపల్ ఏరియాకు చెందిన ఆకుదారి సతీష్ తన 8వ తరగతి చదువుతున్న 15 ఏళ్ల కూతురిపట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. అడ్డుకోబోయిన భార్యను చేతులతో,కర్రతో కొట్టాడని బాధితురాలి తల్లి ఫిర్యాదు చేసింది.ఈ మేరకు మంగళవారం రాత్రి మందమర్రి పోలీసు-స్టేషన్లో కేసు నమోదు చేసి,మహిళా పోలీస్ అధికారిచే బాధితురాలు వాంగ్మూలం నమోదు చేశామని ఎస్సై రాజశేఖర్ తెలిపారు. బుధవారం నిందితుడు ఆకుదారి సతీష్ (ఆటో డ్రైవర్, పశువుల కాపరి)ను అదుపులోకి తీసుకొని విచారించగా నిందితునికి,అతని భార్యకు మధ్య గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నవని,నిందితుని పెద్ద కూతురు అయిన బాధితురాలు తనకు పుట్టలేదన్న అనుమానంతో ఆమెపై ఎప్పుడు కోపంగా ఉండేవాడని స్పష్టం చేశారు.బుధవారం ఇంట్లో పోచమ్మ పండుగ చేసుకుందామని బాధితురాలిని మంగళవారం మధ్యాహ్నం హాస్టల్ నుండి తీసుకువచ్చిన తండ్రి ఆ తర్వాత బయటకు వెళ్లి మద్యం సేవించి మంగళవారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో ఆవేశంతో ఇంటికి వచ్చి కూతురి బట్టలు చింపి ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో,అడ్డుకోబోయిన నిందితుని భార్య ను కర్రతో ఇష్టం వచ్చిన రీతిలో కొట్టాడు.ఈ సంఘటనపై కేసు నమోదు చేసి ప్రాథమిక దర్యాప్తు అనంతరం నిందితున్ని జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరిచారు.బాధితురాలిని కౌన్సిలింగ్ నిమిత్తం భరోసా సెంటర్ కి పంపించినట్లు ఎస్సై శివనీతి రాజశేఖర్ తెలిపారు.

## చెత్త,చదారాలతో పేరుకుపోయిన చిల్డ్రన్ పార్క్





**శివంపేట,మార్చి26(సూర్యరేఖ)** శివంపేట్ మండల కేంద్రంలో గల చిల్డ్రన్ పార్కులో చెత్తాచెదారం పేరుకుపోయింది.ప్రతిరోజు సాయంత్రం పిల్లలు వచ్చి సరదాగా ప్రశాంత వాతావరణంలో ఆటలు ఆడుకోవడానికి వస్తూ ఉంటారు.చెత్తాచెదారం పేతుకపోవడం వలన చిల్డ్రన్ పార్కు వచ్చే పిల్లల సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది.గతంలో పచ్చదనంతో కళకళలాడిన పార్కు ప్రస్తుతం పచ్చిగడ్డి ఎక్కడ లేకుండా పోయింది.ఈ పార్కు గ్రామపంచాయతీ పక్కనే ఉన్నది.ఈ పార్కు చుట్టూ అధికారులు తిరుగుతూనే ఉంటారు.కానీ దీని పరిశుభ్రతకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు.వేసవికాలం కావున సాయంత్రం సమయంలో చాలామంది పిల్లలు ప్రశాంత వాతావరణంలో గడపడానికి వస్తారు కాబట్టి పార్కును వెంటనే పరిశుభ్రంగా చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు




**తాగునీటి, డ్రైనేజీ సమస్యలకు పరిష్కారం..**
**రాజేంద్రనగర్ బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,మార్చి 26** మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని,డివిజన్ కార్పొరేటర్, రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డినగర్ లో స్థానికుల విజ్ఞప్తి మేరకు పైపులైన్ డ్రైనేజీ వ్యవస్థపై పర్యటించారు. అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ దుస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.అసంపూర్ణ పనుల వల్ల డ్రైనేజ్ పొంగి పొర్లుతున్నాయని,ఎవరి కంటికి కనిపించడం లేదా అని నిలదీశారు.ప్రజలు ఇబ్బంది పడకుండా త్వరగా పనులు ప్రారంభించాలని ఆదేశించారు.అనంతరం తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...డివిజన్ లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.ఈ మేరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.డివిజన్ ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. డివిజన్‌లో తాగునీటి, డ్రైనేజీ సమస్యలపై యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను



త్వరితగతిన పూర్తి చేసిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. డివిజన్‌లో ఎక్కడ ఎలాంటి సమస్యలున్నా నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈ నరసింహమూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ హరీష్, జలమండలి లోక్నాథ్, రమేష్ రెడ్డి,సెంట్రింగ్ శంకర్, మధుసూదన్, రావుల భాస్కర్,ఎన్ను శంకర్ రెడ్డి,తలారి చిన్న, రమణ గుప్తా,అనిల్ రెడ్డి, కురుమూర్తి, మురళి, గోపాల్ నాయక్, చెన్నమ్మ, మల్లేష్, లింగం, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొండకళ్ల నాగేందర్‌రెడ్డి**



**రాజేంద్రనగర్,మార్చి 26** పేదల సంక్షేమం,ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొండకళ్ల నాగేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను సన్మానించారు. రంగారెడ్డి జిల్లాలో పార్టీ ప్రవేశపెడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలపై చర్చించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొండకళ్ల నాగేందర్‌రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. నిరుద్యోగ యువతి,యువకులు ఈ పృథకానికి దరఖాస్తు చేసుకోని స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను మెనిఫెస్టోలో పెట్టిన వాటిని దశల వారిగా అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అందులో భాగంగా రాజీవ్ యువ వికాసం రాజీవ్ ఆపన్న హస్తం పేరుతో ఈ పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రారంభించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కోసం 1-4 లక్షల వరకు రుణాలు అందించనున్నారని పేర్కొన్నారు. అర్హులైన వారిని ఎంపిక చేసి తెలంగాణ రాష్ట్రంలో ఆరు వేల కోట్లతో ఐదు లక్షల మంది యువతకు రుణాలు ఇచ్చేలా ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం ధరఖాస్తు చేసుకునే వారు ధరఖాస్తుకు వెబ్‌సైట్ ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారందనికి ప్రభుత్వం ద్వారా ఇస్తున్న స్వయం ఉపాధి కింద పొందే వారందరికి 60-80 శాతం వరకు రాయితీ కల్పించడం జరుగుతుందన్నారు. ఇందుకు ధరఖాస్తును ఏప్రిల్ 4వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారని పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు శ్రీరామరక్షగా ఉన్నాయని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు.

## ప్రజల రక్షణ,భద్రత పోలీసు బాధ్యత

**బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్**




**బెల్లంపల్లి,మార్చి26(సూర్య రేఖ)** రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాలతో మంచిర్యాల డిసిపి పర్యవేక్షణలో బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ సూచనల మేరకు బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నెంబర్ 2 ఇంక్లైన్ బస్తీలో బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి రూరల్ సర్కిల్ ఎస్సైలు సిబ్బందితో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా తనిఖీలు నిర్వహించి తగిన ధ్రువ పత్రాలు లేని 45 ద్విచక్ర వాహనాలను,3 ఆటోలను సీజ్ చేశారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ. నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజల రక్షణ,భద్రత పోలీస్ బాధ్యత అని,కాలనీలో కొత్త వ్యక్తులు, నేరస్తులు,షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం,డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.కాలనీలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని,సమస్యలుంటే డయల్ 100 నంబర్ కు కాల్ చేయాలని సూచించారు.సైబర్ నేరాలు,మోసగాళ్ల ఫోన్ కాల్స్,మెసేజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని,చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు.డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలన్నారు. కాలనీలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని, ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఎవరైనా నిషేధిత గంజాయిని విక్రయించినా,రవాణా చేసిన మాకు సమాచారం ఇవ్వాలని,వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి 2 టౌన్ ఎస్సై మహేందర్,తాళ్ళగురిజాల ఎస్సై రమేష్,నెన్నెల ఎస్సై ప్రసాద్ సర్కిల్ సిబ్బంది,స్పెషల్ పార్టీ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## మీనాక్షి నటరాజన్ తో సమావేశమైన కైలాస్ శ్రీనివాసరావు



**కామారెడ్డి,మార్చి26(సూర్య రేఖ)** కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు గుప్తా బుధవారం ఢిల్లీలో ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసిసి తెలంగాణ ఇంచార్జి మాజీ పార్లమెంట్ సభ్యురాలు మీనాక్షి నటరాజన్ తో సమావేశమయ్యారు. కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ స్థితి గతులపై చర్చించి పార్టీ బలోపేతానికి కృషిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయగలమని మీనాక్షి నటరాజన్ సమావేశంలో తెలిపినట్లు కైలా శ్రీనివాసరావు తెలిపారు.తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన పాదయాత్ర కార్యక్రమం నిర్వహిస్తూ విజయవంతం చేసి ప్రజలకు వివరించాలని జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావును కోరారు.ఈ సమావేశంలో గజ్వేల్ మాజీ శాసనసభ్యులు నర్సారెడ్డి,భద్రాచలం మాజీ శాసనసభ్యులు వీరయ్య పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా



**శివంపేట,మార్చి26(సూర్య రేఖ)** శివంపేట్ మండలంలోని చెంది గ్రామంలో ఇటీవల భానూరి చంద్ర గౌడ్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా భానూరి చంద్రగౌడ్ కుటుంబానికి అండగా నిలిచారు.ఈ మేరకు సొంత నిధుల నుండి రూ.5 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వరరావు,గ్రామ అధ్యక్షుడు ముత్యం రెడ్డి,ఏనుగు కృష్ణారెడ్డి,ప్రవీణ్ గౌడ్,మోహన్ రెడ్డి,వెంకట్ రెడ్డి, పోచయ్య,బిక్షపతి,భానురి కుమార్ గౌడ్,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రహరీగోడ నిర్మాణానికి వినతి పత్రం అందజేత



**పాపన్నపేట్,మార్చి25(సూర్య రేఖ)**మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో గల మంజీరా గార్డెన్ లో బుధవారం మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి పాపన్నపేట మండలం ఎనికేపల్లి పల్లిగ్రామ ముస్లిం సోదరులు ఈ విందులో పాల్గొన్నారు.అనంతరం ఎనికేపల్లి గ్రామ శివారులో గల ముస్లిం స్మశాన వాటికకు ప్రహరీ గోడ లేక సరైన రక్షణ లేదని స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణానికి కావలసిన నిధులు మంజూరు చేయాలని మైనంపల్లి హనుమంతరావును ఎనికే పల్లి ముస్లిం సోదరులు వినతి పత్రం అందజేశారు.ఈ మేరకు స్పందించిన మైనంపల్లి హనుమంతరావు త్వరలో ప్రహరీ గోడకు కావలసిన నిధులు కేటాయిస్తామని ముస్లిం సోదరులకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రశాంత్ రెడ్డి,గోవింద నాయక్,ప్రభాకర్ రెడ్డి,గౌస్ పాషా,గణేష్,అదేవిధంగా ఎనికే పల్లి ముస్లిం సోదరులు శాకీర్, జహంగీర్, దస్తగిరి, అజాం పాషా, ఖాదీర్, పాషా, ఖలీం, ఖుదుబోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సహకారంతో మత్స్యకారుల సమస్యలను పరిష్కారం చేసేందుకు కృషి





## -రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్

**రాజేంద్రనగర్,మార్చి26** రాష్ట్రంలో మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. సిద్దిపేట్ జిల్లా గ్రామాల నుంచి మత్స్యకార్మికులు రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొండపోచమ్మ రిజర్వాయర్ సమస్యను తెలియజేయడంతో వెంటనే వారి సమస్యను పరిష్కరించేందుకు తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ కార్యాలయంలో చేరుకొని తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ను కలిసి ముదిరాజ్ మత్స్యకారులకు న్యాయం జరిగేవిధంగా ప్రణాళిక తీసుకోవాలని,మత్స్యకారులకు వెంటనే లైసెన్స్ లు ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వంలో మత్స్యకారులకు అన్యాయం జరిగిందని,వారు ఎలాంటి లబ్ధి పొంద కుండా వారి ఆస్తులు పొగుట్టుకొని రోడ్డినపడ్డార న్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎలాంటి సమస్యలు రాకుండా మత్స్యకారులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

# రూ.8 లక్షల విలువ గల 315 కిలోల నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత





## ముగ్గురు అరెస్టు,ఆటో స్వాధీనం

**మందమర్రి,మార్చి26(సూర్య రేఖ)** మందమర్రి సర్కిల్ పోలీసుస్టేషన్ పరిధిలో సుమారు రూ.8 లక్షల విలువైన నకిలీ పత్తి విత్తనాలను,ఒక ఆటోను పోలీసులు పట్టుకున్నారు.దీంతో పాటు ముగ్గురు ముఠా సభ్యులను అరెస్టు చేశామని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ తెలిపారు. పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నకిలీ విత్తనాలు విక్రయించే వ్యక్తులను,కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఏసీపీ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇటీవల సర్కిల్ పరిధిలోని దేవపూర్ పోలీస్ స్టేషన్ లో నమోదైన నకిలీ పత్తి విత్తనాల కేసులో గుడిమల్ల చంద్రయ్య,కూనారపు బాలకృష్ణ, మహమ్మద్ సాహెబ్ జానీ,ముల్లల సుధీర్, గోవిందుల శంకర్ లను అదుపులోకి తీసుకున్నామని,పరారీలో ఉన్న అబ్దుల్ రజాక్ కోసం రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ రావుల సూచనల మేరకు ప్రత్యేక టీంను ఏర్పాటు చేసి అబ్దుల్ రజాక్ కోసం గాలింపు నిర్వహించగా మందమర్రి పట్టణంలో బుధవారం రజాక్ ను అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతూ,సరఫరా చేస్తున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ముఠాను నకిలీ పత్తి విత్తనాలతో సహా ఎంతో చాకచక్యంగా పట్టుకున్న పోలీస్ సిబ్బందిని ఏసిపి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై ఎస్ రాజశేఖర్ దేవపూర్ ఎస్సై ఏ ఆంజనేయులు, కాసీపేట మండల వ్యవసాయ అధికారి చల్ల ప్రభాకర్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ పున్నం చందు, గుణవంత్ రావు,హెడ్ కానిస్టేబుల్ సంపత్, రాకేష్, మహేష్, సమ్మయ్య, సురేందర్, షఫీ,రవి, తిరుపతి,హోంగార్డ్ సిబ్బంది తిరుపతి,రమేష్ చంద్ర,మోహన్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఓసి కార్మికులతో సమానంగా సీహెచ్పీ కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వాలి

### సీఐటియు నాయకులు

**రామకృష్ణాపూర్,మార్చి26(సూర్యరేఖ)** వేసవిని దృష్టిలో పెట్టుకొని మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న యాజమాన్యం ఓసి కార్మికులతో సమానంగా సీహెచ్పీ కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయాలని,సింగరేణి యాజమాన్యం కార్మికుల పట్ల వివక్షను వీడాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు సాంబారు వెంకటస్వామి,అల్లి రాజేందర్ లు అన్నారు.బుధవారం ఏరియాలోని ఆర్కేపి సీహెచ్పీ లో పని స్థలాలను పరిశీలించి కార్మికులను కలిసి సమస్యలను తెలుసుకున్నారు.అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సిహెచ్పి ఎస్ఈ చంద్రమౌళి కి అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సిహెచ్పి లో పనిచేస్తున్న కార్మికులకు వేసవికాలంలో ఎండలు ముదురుతున్నందున వేసవి ఉపశమన చర్యల్లో భాగంగా మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వాలని,దుమ్ము నివారణ చర్యల్లో భాగంగా డస్ట్ మాస్కులు ఇవ్వాలని అన్నారు.ఓపెన్ కాస్ట్ లో పనిచేస్తున్న కార్మికులకు పంపిణీ చేసిన విధంగానే ఏరియా సిహెచ్ పిల్లో పనిచేస్తున్న కార్మికులకు,అవుట్ డోర్ లో పని చేస్తున్న సివిల్,వర్క్ షాప్,సెక్యూరిటీ కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసేలా గుర్తింపు సంఘం తమ వంతు బాధ్యతగా యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావాలని వారు సూచించారు. గుర్తింపు సంఘం అలసత్వం వల్ల సెప్టెంబర్లో ఇవ్వగా మిగిలిన ప్రమోషన్లను మార్చిలో ఇవ్వకుండా ఆలస్యం జరుగుతుందని వారు గుర్తింపు సంఘం పనితీరుపై విరుచుకు పడ్డారు. డిసెంబర్ నాటికి పెండింగ్లో ఉన్న ప్రమోషన్లను భర్తీ చేయాలని,ఖాళీలతో సంబంధం లేకుండా షాంప్లింగ్ మజ్దూర్ ప్రమోషన్లు కల్పించాలని అంతే కాకుండా శాంప్లింగ్ మజ్దూర్ ప్రమోషన్లలో శాంప్లింగ్ అసిస్టెంట్ కేటగిరి 2 ఇచ్చేలా క్యాడర్ స్కీమును సవరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్పి పిట్ సెక్రెటరీ అయిందాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 28న ఇసుక బహిరంగ వేలం పాట తహసీల్దార్ రజనీకుమారి



**రామయంపేట,మార్చి26(సూర్యరేఖ)** రామాయంపేట మండల పరిధిలో సహాయక డైరెక్టర్ మైన్స్ మరియు జియాలజీ మెదక్ గారి ఆదేశాల మేరకు, రామాయంపేట పట్టణములో అనధికారికముగా,అక్రమంగా ఇసుక డంపు చేసి వాడుకుంటున్నారని చుట్టుపక్కల ప్రజల నుండి పిర్యాదు వచ్చినది. ఇందులో భాగంగా ఈ నెల 25 వ తేదీన మండల తహసీల్దార్, గిర్దవార్ ఇసుక డంపు ఉన్న ప్రదేశమును సందర్శించగా రామాయంపేట పట్టణంలోని సర్వే.నెం. 119,1567,1568 లలో రెండు టిప్పర్లు(10) ట్రాక్టర్ల ఇసుక నిల్వలు ఉన్నవి. ఈ ఇసుక తహసీల్దార్ రామాయంపేట మండలం వారి సమక్షంలో పంచనామా నిర్వహించి అట్టి ఇసుకను ప్రభుత్వ అధికారులు స్వాధీన పరుచుకోవడం జరిగినది. ఆ ఇసుకను రామాయంపేట తహశీల్దార్ కార్యాలయంలో సేఫ్ కస్టడీలో నిలువ ఉంచనైనది. కాబట్టి రామాయంపేట మండల ప్రజలందరూ అక్రమంగా నిల్వ ఉన్న ఇసుకను బహిరంగ వేలం పాట తేది. 28.03.2025 నాడు ఉదయం గం.11:30 గంటలకు రామాయంపేట తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించనైనది. ఈ ఇసుక వేలంలో ఎవరైనా పాల్గొనవచ్చని మండల తహసీల్దార్ రజనీకుమారి తెలిపారు.

## త్వరలో పూర్తి కావస్తున్న దత్తాత్రేయ స్వామి,సాయిబాబా మందిర నిర్మాణ పనులు




**శివంపేట,మార్చి26(సూర్య రేఖ)** శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజి మహారాజ్ విశ్వ గురుపీఠం విశ్వనగరం గుంటూరు వారి దివ్య ఆశీస్సులతో మెదక్ జిల్లా శివంపేట మండలం గూడూరు గ్రామంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ గురు పీఠం స్థాపించి దత్తాత్రేయ స్వామి ఆలయం,సాయిబాబా మందిరం నిర్మాణం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్మాణ కార్యక్రమం జరుగుతుంది. పంచవటి (బ్రహ్మ భూమి పై నాటిన ఆది వృక్షాలు) చెట్లతో సహా శ్రీ దత్తాత్రేయ పంచాయతనమ్,శ్రీ షిరిడి సాయి ఆలయాల నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఇప్పటి వరకు 80% నిర్మాణం పూర్తయ్యిందని,ఈ ఆలయాలు గురువు ప్రాధాన్యత, ప్రార్థన,ఆధ్యాత్మిక వృద్ధి,సమాజ సమావేశాలకు పవిత్ర స్థలాలుగా ఉపకరిస్తాయని నిర్వాహకులు తెలిపారు. భక్తులందరిలో శాంతి,భక్తిని పెంపొందిస్తాయని,ఈ గురుదేవుల ఆరాధన వల్ల సర్వ అరిష్టాలు తొలగి సర్వశుభాలు కలుగుతాయని తెలుపుతున్నారు. ఈ దైవిక ప్రాజెక్టును పూర్తి చేయడానికి సహకారాలను నిర్వాహకులు కోరుతున్నారు. విరాళాలను అందిస్తే ఆలయాలను నిర్మించడంలో, నిర్వహించడంలో సహాయపడ తాయని నిర్వాహకులు తెలిపారు. మరిన్ని వివరాలకు 9849039272,91 00939272 లలో సంప్రదించాలన్నారు.

## 4వ రోజు జరుగుతున్న 10వ తరగతి పరీక్షా కేంద్రాల సందర్శన

బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన
జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



**మెదక్,మార్చి26(సూర్య రేఖ)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో మెదక్ పట్టణంలోని పలు పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ప్రత్యక్షంగా సందర్శించి అక్కడి బందోబస్తు ఏర్పాట్లను,పరీక్షా రాయడానికి వచ్చిన విద్యార్థిని,విద్యార్థులకు ఉండవలసిన కనీస సదుపాయాలు,అత్యవసర మెడికల్ సేవల గురించి పర్యవేక్షించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన పదవ తరగతి పరీక్షల నిర్వాహణ గైడ్ లైన్స్ పాటిస్తూ,విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 అమలులో వుంటుందని,పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. పరీక్షా సమయంలో అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసివేయించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు, ఇన్విజిలేటర్స్, ఎవ్వరికీ కూడా పరీక్ష కేంద్రంలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావడానికి అనుమతించబడవని వివరించారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం డ్రైవర్ కు గాయాలు



**చేగుంట,మార్చి26(సూర్య రేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండలంలోని 44 వ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. నిజామాబాద్ నుంచి హైదరాబాద్ కు వెళ్తున్న లారీ,ముందు వెళ్తున్న డీసీఎం వాహనాన్ని వెనుకనుండి ఢీకొట్టడంతో డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదంలో డీసీఎం డ్రైవర్ క్యాబిన్లో ఇరుక్కుపోయారు. వెంటనే స్పందించి న స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న చేగుంట ఎస్సై డీసీఎం డ్రైవర్ ను బయటకుతీశారు. తీవ్ర గాయాలతో ఉన్న డ్రైవర్ శ్రవణ్ కుమార్ ను 108 వాహనంలో తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## బ్రోమాంటిక్ స్టోరీతో వస్తున్న సంపూర్ణేష్ బాబు 'సోదరా'

వైవిధ్యమైన సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తూ, హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న సంపూర్ణేష్ బాబు ఈసారి అన్నదమ్ముల అనుబంధాన్ని కథాంశంగా తీసుకుని "సోదరా" అనే ఎంటర్టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఈ చిత్రంలో సంపూర్ణేష్ బాబుతో పాటు సంజోష్ కూడా కీలక పాత్రలో కనిపించనున్నాడు. సంపూర్ణేష్ బాబు, సంజోష్, ప్రాచీ బంసాల్, ఆరతి గుప్తా హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమా, చిత్రీకరణ పూర్తి చేసుకుని, పోస్ట్-ప్రొడక్షన్ పనులను వేగంగా జరుపుకుంటూ ఏప్రిల్ 11, 2025న వేసవి సీజన్‌లో థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. మన్ మోహన్ మేనంపల్లి దర్శకత్వంలో, క్యాన్ ఎంటర్టైన్‌మెంట్స్ బ్యానర్‌పై చంద్ర చగంలా నిర్మిస్తున్న ఈ చిత్రం అన్నదమ్ముల బంధాన్ని వెండితెరపై ఆవిష్కరించనుంది. దర్శకుడు మాట్లాడుతూ.. "అన్నదమ్ముల బంధం గురించి ప్రతి ఒక్కరికీ తెలిసిన విషయమే. ఈ సినిమా ఆ బంధాన్ని అద్భుతంగా చూపిస్తుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ మరియు నాలుగు పాటలు ప్రేక్షకుల నుండి సానుకూల స్పందన పొందాయి. తెలుగు సినిమాల్లో సోదరుల అనుబంధాన్ని ప్రతిబింబించేలా ఈ చిత్రం రూపొందింది. ఈ వేసవిలో 'సోదరా' ప్రేక్షకులను ఖచ్చితంగా అలరిస్తుందని నమ్ముతున్నాం," అని అన్నారు. నిర్మాత చంద్ర చగంలా మాట్లాడుతూ, "సంపూర్ణేష్ బాబు నుండి ప్రేక్షకులు ఆశించే ఎంటర్టైన్‌మెంట్‌తో పాటు, ఆయనలోని కొత్త కోణాన్ని ఈ సినిమాలో చూస్తారు. ఈ చిత్రం విజయం సాధిస్తుందనే ఆశాభావం ఉంది," అని తెలిపారు. "సోదరా" ఈ వేసవిలో అన్నదమ్ముల బంధాన్ని ఆవిష్కరిస్తూ, ప్రేక్షకులకు ఎంటర్టైన్‌మెంట్‌తో కూడిన కొత్త అనుభవాన్ని అందించనుంది. ఏప్రిల్ 11న థియేటర్లలో ఈ చిత్రాన్ని ఆదరించాలని చిత్ర బృందం కోరుతోంది.




## రామ్ చరణ్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్..
## బర్త్ డే స్పెషల్ అప్‌డేట్ వచ్చేసింది!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం ఆర్సీ16 మూవీతో బిజీగా ఉన్నారు. ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు డైరెక్షన్‌లో వస్తోన్న ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. ఈనెల 27న రామ్ చరణ్ పుట్టినరోజు కావడంతో ఆర్సీ16 సంబంధించిన క్రేజీ అప్‌డేట్ ఇ?చ్చారు. చెర్రీ బర్త్ డే స్పెషల్‌గా ఈ మూవీ టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేస్తామని ప్రకటించారు. గురువారం ఉదయం 9 గంటల 9 నిమిషాలకు రిలీజ్ చేయనున్నట్లు ట్విటర్ స్పెషల్ పోస్టర్‌ను పంచుకున్నారు. దీంతో చెర్రీ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. కాగా.. ఈ సినిమాను స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ చిత్రం విడుదలయ్యే అవకాశం ఉంది.



## చిరంజీవి పాత్రను పరిచయం చేసిన అనిల్ రావిపూడి

అనిల్ రావిపూడి అంటేనే హాస్యానికి, విజయానికి చిరునామా. ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో మామూలు సక్సెస్ అందుకోలేదు. ఎవరూ ఊహించనంతగా బ్లాక్‌బస్టర్ హిట్టు కొట్టాడు. ఈ సంతోషంలో వచ్చే ఏడాది సంక్రాంతికి వస్తున్నామని మాటిచ్చేశాడు. కాకపోతే ఈసారి వెంకీమామతో కాదు.. చిరంజీవితో! ఇందుకోసం వైజాగ్ వెళ్లి సినిమా కథ సిద్ధం చేసుకున్నాడు. గ్యాంగ్ లీడర్, రౌడీ అల్లుడు, ఘరానా మొగుడు రేంజ్‌లో చిరంజీవిని చూస్తారని అభిమానులకు మాటిచ్చాడు. తాజాగా సోషల్ మీడియాలో ఈ సినిమా అప్‌డేట్ ఇచ్చాడు. 'కథ పూర్తయింది. చిరంజీవిగారికి ఫైనల్ స్క్రిప్ట్ చదివి వినిపించాను. నా కథలోని శంకర్ వరప్రసాద్ పాత్రను పరిచయం చేశాను. ఆయనకు చాలా బాగా నచ్చింది. ఇంకెందుకు లేటు.. త్వరలో ముహూర్తంతో చిరునవ్వుల పండగబొమ్మకు శ్రీకారం చుట్టేద్దాం' అని ఎక్స్(ట్విటర్)లో ట్వీట్ చేశాడు.

### చిరంజీవి ఒరిజినల్ పేరుతో..

షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్‌మెంట్ పతాకాలపై ఈ సినిమా నిర్మితం కానుంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించనున్నాడు. ఇది చూసిన అభిమానులు ఉగాదికి ముందు ఎంత మంచి శుభవార్త చెప్పారు.. ఇంకో బ్లాక్‌బస్టర్ తథ్యం అని కామెంట్లు చేస్తున్నారు. ఇకపోతే చిరంజీవి అసలు పేరు శివశంకర వరప్రసాద్. ఇందులో శివ అనే పదాన్ని తీసేసి మిగతాది యథాతథంగా వాడేశారు. మెగాస్టార్ అసలు పేరును వాడేస్తున్న అనిల్ రావిపూడి సినిమాలో ఎలాంటి మ్యాజిక్ చేస్తాడో తెలియాలంటే వచ్చే సంక్రాంతిదాకా ఆగాల్సిందే!



## డ్రాగన్ బ్యూటీ ఆసక్తికర వ్యాఖ్యలు

సినీ ఇండస్ట్రీలో ప్రస్తుతం ఎక్కువగా వినిపిస్తున్న పేరు కయాదు లోహర్. ప్రదీప్ రంగనాథన్ హీరోగా వచ్చిన 'డ్రాగన్' చిత్రంతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. చిత్ర పరిశ్రమలోకి 2021లోనే ఎంట్రీ ఇచ్చినా.. ఈ తమిళంలో తొలిసారిగా నటించిన చిత్రమే కయాదుకు మంచి గుర్తింపును తీసుకువచ్చింది. ప్రస్తుతం తమిళంలోనే అథర్వ సినిమాలో నటిస్తున్నది. ఈ క్రమంలో ఇంటర్వ్యూలో కయాదు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. తాను దిగువ మధ్య తరగతి కుటుంబానికి చెందిన అమ్మాయినని.. అందరూ కలలను సాకారం చేసుకోవడం కష్టమని చెప్పింది. తాను రాణించి.. లక్ష్యాన్ని సాధించాలని కలలు కంటున్న అమ్మాయిలకు మార్గం సుగమం చేయాలని అనుకుంటున్నానని చెప్పింది. డ్రాగన్‌కు ముందు కయాదు అంటే ఎక్కువ మందికి తెలియదని.. ప్రస్తుతం సినిమాలోని తన పాత్రను ఇష్టపడుతున్నారని.. ఇప్పటికీ తనను కయాదు లోహర్‌గానే గుర్తిస్తారని చెప్పింది. ఇది సాధించడం చాలా కష్టమని.. ఈ ప్రేమను పొందడం తన అదృష్టమని తెలిపింది. దర్శకులు, నిర్మాతలు నాలోని ప్రతిభను గుర్తిస్తున్నారని.. తాను ఎప్పుడు కలలు కనే ప్రాజెక్టులు వస్తున్నాయని చెప్పుకొచ్చింది. కాలేజీలో చదువుతున్న సమయంలో టైమ్ ఫ్రెష్ ఫేస్ సీజన్-12లో పాల్గొనాలని తల్లి సూచించిందని.. వేసవి సెలవుల సీజన్ కావడంతో పాల్గొని గెలిచానని చెప్పింది. ఒప్పుడే ఓ కాస్టింగ్ డైరెక్టర్ యాడ్ కోసం తనను సంప్రదించాడని.. ఆ తర్వాత తొలిసారిగా కన్నడంలో ముగిల్‌పేటలో హీరోయిన్‌గా నటించే ఛాన్స్ వచ్చిందని పేర్కొంది. తనకు ఐదారు సంవత్సరాల వయసు ఉన్న సమయంలో వేదిక చయ్య చయ్య సాంగ్‌కి వేదికపై డ్యాన్స్ చేశానని.. తనకు ఆ సమయంలో కలిగిన ఆనందం ఇప్పటికీ గుర్తుంది అని వివరించింది. మాధురి దీక్షిత్, శ్రీదేవిని అనుకరించే దాన్ని అని చెప్పింది. డ్రాగన్ మూవీలో పల్లవి పాత్ర తనకు మంచి పాత్ర అవుతుందని అశ్వత్ (మారిముత్తు) చెప్పారని.. మొదట ఈ పాత్ర కీర్తి (అనుపమ పోషించిన పాత్ర) కోసం తనను సంప్రదించి కథ చెప్పారని.. ఆ తర్వాత నెల రోజుల వరకు తిరిగి ఏం సమాచారం ఇవ్వకపోవడంతో తాను ప్రాజెక్టులో పని చేసే అవకాశం రాదని భావించానని చెప్పింది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,